

# విజయభాను




విశాఖపట్నం, శుక్రవారం 28-09-2018 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 42 సంచిక : 16 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## చాంపియన్ ఆఫ్ ద ఎర్త్ అవార్డును గెలుచుకున్న ప్రధాని మోదీ

### ప్లాస్టిక్ వినియోగ నిర్మూలన దీక్షకుగాను అవార్డు

హైదరాబాద్ : ప్రధాని నరేంద్ర మోదీకి .. ఐక్యరాజ్యసమితి పురస్కారం లభించింది. యూఎన్ బహూకరించే చాంపియన్స్ ఆఫ్ ద ఎర్త్ అవార్డును మోదీ గెలుచుకున్నారు. మోదీతో పాటు ఫ్రాన్స్ అధ్యక్షుడు మాక్రన్ సంయుక్తంగా ఈ అవార్డును సొంతం చేసుకున్నారు. పర్యావరణ పరిరక్షణకు కృషి చేసిన వారికి ఈ అవార్డును అందజేస్తారు. ప్రపంచవ్యాప్తంగా మొత్తం ఆరు మందికి ఈ అవార్డును ఇస్తారు. అయితే ఫ్రాన్స్, భారత్ మధ్య సౌరశక్తిపై అవగాహన కుదిరిన నేపథ్యంలో ఇద్దరు దేశాధినేతలకు ఈ అవార్డును ప్రకటించారు. 2022లోపు ప్లాస్టిక్ వినియోగాన్ని నిర్మూలించాలన్న దీక్షను మోదీ చేపట్టారు. దీనికి గాను మోదీకి ఈ అవార్డు దక్కింది. కొచ్చిన



అంతర్జాతీయ విమానాశ్రయానికి కూడా యూఎన్ పర్యావరణ అవార్డు రావడం విశేషం.

# ఇష్టపూర్వక వివాహేతర సంబంధాలు నేరం కాదు

- రాజ్యాంగ బద్ధతపై సుప్రీంకోర్టు సంచలనం తీర్పు
- భార్య తన ఆస్తిగా భర్త పరిగణించడం సరికాదు
- భార్యకు భర్తే సర్వస్వం కారాదు
- వివాహేతర సంబంధాల కారణంతో విడాకులు తీసుకోవచ్చు



దిల్లీ: ఇష్టపూర్వకంగా కొనసాగే వివాహేతర సంబంధాలను నేరంగా పరిగణించలేమంటూ సుప్రీంకోర్టు సంచలన తీర్పు చెప్పింది. ఇష్టపూర్వక శృంగారాన్ని నేరంగా పరిగణించడం రాజ్యాంగ విరుద్ధమని వెల్లడించింది. భారతీయ శిక్షా స్మృతిలోని సెక్షన్ 497 పురాతన చట్టమని.. రాజ్యాంగ సమ్మతమైనది కాదని పేర్కొంటూ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దీపక్ మిశ్రాతో కూడిన ఐదుగురు సభ్యుల ధర్మాసనం తీర్పు వెలువరించింది. సెక్షన్ 497 కాలం చెల్లిన చట్టంగా పేర్కొంది. మహిళలకు సమానహక్కులు కల్పించాలన్న స్ఫూర్తికి సెక్షన్ 497తో తూట్లు పడుతున్నాయని న్యాయస్థానం అభిప్రాయపడింది. మహిళల సమానత్వానికి అడ్డుపడే

తరువాయి 2లో..

## రేవంత్‌రెడ్డి నివాసంలో
# ఐటీ దాడులు



హైదరాబాద్: తెలంగాణ కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి నివాసాల్లో ఆదాయపు పన్ను శాఖ అధికారులు దాడులు చేస్తున్నారు. ఈ రోజు ఉదయం నుంచి జూబ్లీహిల్స్‌లోని నివాసం, ఆయన స్వస్థలం కొడంగల్‌లోని ఇంటితో పాటు ఆయన బంధువుల ఇళ్లల్లోనూ ఐటీ అధికారులు దాడులు నిర్వహిస్తున్నారు. నిన్న కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎన్నికైన రేవంత్‌రెడ్డి తిరుమల శ్రీవారిని దర్శించుకుని రాత్రికి నేరుగా కొడంగల్ చేరుకున్నారు. జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో ప్రస్తుతం పనివారు తప్ప కుటుంబసభ్యులెవరూ లేరు. అయినప్పటికీ 11 మంది సభ్యులు గల ఐటీ బృందంలో ఆ ఇంటిలో సోదాలు చేస్తోంది.

అటు కొడంగల్‌లోని రేవంత్, ఆయన బంధువులు, సన్నిహితుల ఇళ్లల్లోనూ సోదాలు కొనసాగుతున్నాయి. కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమితులైన రేవంత్‌రెడ్డి ఈరోజు కొడంగల్ నుంచి రాష్ట్రవ్యాప్త ప్రచారాన్ని ప్రారంభించాల్సి ఉంది. ఈరోజు ఉదయం 9-10 గంటల మధ్య ప్రచారం ప్రారంభానికి ఆయన అంతా సిద్ధం చేసుకున్న

తరువాయి 2లో..

## ప్రపంచస్థాయి సౌకర్యాలున్న
# పోర్టు ఏర్పాటు చేద్దాం

### చంద్రబాబుకు గడ్కరీ లేఖ




అమరావతి: ఏపీ సీఎం చంద్రబాబుకు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ లేఖ రాశారు. ప్రకాశం జిల్లా ఓడరేవులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో ప్రపంచస్థాయి సౌకర్యాలున్న పోర్టు ఏర్పాటు చేద్దామని లేఖలో సూచించారు. దీని కోసం ఎస్‌పీవీని ఏర్పాటు చేయాలని గడ్కరీ కోరారు. రాష్ట్రం నుంచి ప్రతిపాదనలు వస్తే అన్ని అనుమతులు తీసుకోవచ్చని సూచన చేశారు. ఓడరేవులో పోర్టు ఏర్పాటుకు సౌకర్యాలు అనువుగా ఉన్నాయని ఆయన లేఖలో పేర్కొన్నారు. దీనిపై

తరువాయి 2లో..

# జీఎస్టీ రేట్లు తగ్గిస్తా

### రాహుల్ గాంధీ



న్యూఢిల్లీ : వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) రేట్లను తగ్గిస్తామని కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు. ఆయన గురువారం మధ్య ప్రదేశ్‌లో విస్తృతంగా పర్యటించారు. త్వరలో మధ్య ప్రదేశ్ శాసన సభ ఎన్నికలు జరగబోతున్న నేపథ్యంలో రెండు రోజుల పర్యటన కోసం రాహుల్ గాంధీ రాష్ట్రానికి వచ్చారు. కమత నాథ్ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ప్రజలనుద్దేశించి రాహుల్ గాంధీ మాట్లాడారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే జీఎస్టీలో మార్పులు చేస్తామన్నారు. వస్తువులు, సేవల పన్నుల రేట్లను తగ్గిస్తామన్నారు.

గబ్బర్ సింగ్ ట్యాక్స్ విధించిన నరేంద్ర మోదీ ప్రభుత్వం చిన్న వ్యాపారాలను, ఉపాధిని ధ్వంసం చేసిందని రాహుల్ ఆరోపించారు. తాము అధికారంలోకి రాగానే ఈ గబ్బర్ సింగ్ ట్యాక్స్‌ను సవరించి వాస్తవ పన్ను విధానంగా మార్చుతామని తెలిపారు. తక్కువ రేట్లతో పన్ను విధిస్తామని చెప్పారు. ఉపాధిని సృష్టించేందుకు అన్ని శక్తియుక్తులు ఉపయోగిస్తామని హామీ ఇచ్చారు.

## తీర్పు... కేసు బదిలీకి అంగీకరించని ధర్మాసనం

న్యూఢిల్లీ : అయోధ్యలోని బాబ్రీ మసీదు-రామ మందిరం కేసులో సుప్రీంకోర్టు గురువారం కీలక తీర్పును వెలువరించింది. ఈ కేసును విస్తృత ధర్మాసనానికి బదిలీ చేయాల్సిన అవసరం లేదని త్రిసభ్య ధర్మాసనం తేల్చిచెప్పింది. ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం కేసును విచారిస్తుందని.. అలాగే అయోధ్య భూయాజమాన్య హక్కులపై అక్టోబర్ 29న విచారణ చేపడతామని తెలిపింది. ప్రార్థనా స్థలాలకు ఆయా మతాల్లో ప్రత్యేక స్థానముంటుందని.. అన్ని మతాలు సమానమేనని వ్యాఖ్యానించింది. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దీపక్ మిశ్రా, జస్టిస్ అశోక్ భూషణ్, జస్టిస్ అబ్దుల్ నజీర్ ధర్మాసనం 2-1తో ఈ తీర్పు ఇచ్చింది.

మసీదులు ఇస్లాంలో అంతర్భాగమా కాదా అనే అంశంపై కూడా సుప్రీం కోర్టు విచారణ చేస్తుందని తెలిపింది. ఈ ధర్మాసనంలో న్యాయమూర్తులెవరైనా పదవీ విరమణ

తరువాయి 2లో..

## మైనార్టీలకు మంత్రివర్గంలో ఎందుకు స్థానం కల్పించలేదు

### ముఖ్యమంత్రికి 13వ లేఖను సంధించిన భాజపా రాష్ట్ర అధ్యక్షుడు కన్నా లక్ష్మీనారాయణ



విజయవాడ: మైనార్టీలకు పెద్దపీట వేస్తున్నామని తరుచూ చెప్పుకునే ముఖ్య మంత్రి చంద్రబాబు.. వారికి మంత్రి వర్గంలో ఎందుకు స్థానం కల్పించలేదో వివరణ ఇవ్వాలని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు కన్నా లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రికి వారానికో లేఖ సంధిస్తున్న కన్నా.. ఈరోజు 13వ లేఖను రాశారు. గతంలో ఎన్నడూ మైనార్టీలు లేని మంత్రివర్గాన్ని చూడలేదని కన్నా అన్నారు. రాష్ట్ర ఉన్నత విద్యామండలి నిధులను.. ప్రత్యేక హోదాపై

తరువాయి 2లో..

### ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని అన్ని జిల్లాలలోను
# వేగవంతం చేయాలి

### రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆర్‌పి సిసోడియా



విశాఖపట్నం : ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని అన్ని జిల్లాలలోను వేగవంతం చేయాల్సిందిగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆర్‌పి సిసోడియా జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు. గురువారం అమరావతి నుండి ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఓటర్ల నమోదు ప్రక్రియపై ఓరియంటేషనఁ శిక్షణను నిర్వహించారు. ఫారం 6,7లను తప్పు ఒప్పులు లేకుండా చూడాలన్నారు. ఎక్కడైనా వలసలు వెళ్లిన, చనిపోయిన వారి వివరాలు బిఎల్ ఓలు సేకరించి ఓటర్ల జాబితానుండి తొలగిం చాలన్నారు. అదేవిధంగా కొత్తగా నమోదు అయ్యే ఓటర్ల జాబితాలో చేర్చాలన్నారు. ఒకే వ్యక్తికి రెండు, మూడు చోట్ల ఓటరు గుర్తింపుకార్డు వుంటే వెంటనే పరిశీలించి ఒకచోట మాత్రమే ఉంచి మిగిలినవి తొలగించాలన్నారు.

జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జనవరి 2019 నాటికి 18 సంవత్సరాల దాటిన ప్రతి ఒక్కరిని ఓటు నమోదు కార్యక్రమాన్ని చేపట్టడం జరుగు తుందన్నారు. రాజకీయపార్టీల ప్రతినిధులతో రాష్ట్ర పొలిటికల్ సెక్రటరీ మరియు జిల్లా రోల్ అబ్జర్వర్ నాగులాపల్లి శ్రీకాంత్ సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నెలాఖరు లోపు క్లెయిమ్స్ మరియు అభ్యంతరాలను పరిష్కరించడం జరుగుతుందన్నారు. స్విప్ క్యాంపైన్‌లో భాగంగా ఎఇఆర్‌ఓలు, బిఎల్‌ఓలు, ఎస్‌హెచ్‌జి గ్రూపులు, స్వచ్ఛంద సేవా సంస్థల బృందం

తరువాయి 2లో..

# టీడీపీ హయాంలో కరెంటు, నీటి కష్టాలు



ఎస్.కోట(విజయనగరం): ప్రజల సమస్యలు తెలుసుకోవటానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ప్రతిపక్షనేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చేపట్టిన పాదయాత్ర విజయనగరం జిల్లాలో విజయవంతంగా కొనసాగుతోంది. జననేత 272వ రోజు పాదయాత్రను గురువారం ఉదయం ఎస్.కోట నియోజకవర్గంలోని లక్కవరపుకోట మండలం కోట్యాడ నుంచి ప్రారంభించారు. ప్రజాసంకల్పయాత్రలో భాగంగా కిర్ల గ్రామానికి చెందిన మహిళలు పెద్ద ఎత్తున జననేతను కలిసారు. గ్రామానికి సంబంధించిన సమస్యలను రాజన్న బిడ్డ దృష్టికి తీసుకెళ్లారు.

అధికార టీడీపీ దుర్మార్గ పాలనపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి కుటుంబం ఎస్.కోట నియోజకవర్గం నుంచి సుదీర్ఘ కాలం ప్రాతినిథ్యం వహిస్తున్నా.. తమ గ్రామాల్లో ఒక రోజు మంచి నీరు వస్తే నాలుగు రోజులు రావని, కరెంట్ సౌకర్యం కూడా లేదని ఆవేదన వ్యక్తం చేశారు. డ్వాక్రా రుణాలు మాఫీ కాలేదని జాగారం గ్రామ మహిళలు వైఎస్ జగన్‌కు దృష్టికి తీసుకెళ్లారు. వైఎస్సార్ సీపీ అధికారంలోకి రాగానే అన్ని సమస్యలు తీరుస్తానని వైఎస్ జగన్ వారికి భరోసానిస్తూ ముందుకు కదిలారు. అభిమాన నాయకున్ని కలవటానికి, సమస్యలు విన్నవించుకోవటానికి జనం తండోపతండాలుగా తరలివస్తున్నారు. మండుటెండను సైతం లెక్క చేయకుండా

తరువాయి 2లో..



# ఉచితంగా యుజిడి కనెక్షన్‌ను పొందండి

- వాడవీధి, చిలకపేటలలో పర్యటన - జ్వరపీడితుని కుటుంబాన్ని పరామర్శించిన కమిషనర్

- ప్రజలు యుజిడి కనెక్షన్ తప్పనిసరిగా పొందాలి - పరిశుభ్రతకు యుజిడి అవసరం

- యుజిడి కి కనెక్ట్ కాకపోతే త్రాగునీరు కట్ - ప్రజారోగ్యానికి ప్రాధాన్యత - లార్వాసోర్స్ దొరకలేదు

- ఫాగింగ్, స్ప్రేయింగ్ చేయించుకోవాలి - రోడ్ మార్జిన్స్‌ను పరిశుభ్రం చేయండి

- ఇంటి షెడ్స్, టెర్రాస్‌లలో చెత్త, పనికిరాని వస్తువులు ఉంచవద్దు

## - కమిషనర్ హరినారాయణన్

విశాఖపట్నం : టాయిలెట్స్‌ను బహిరంగంగా కాలువలోకి విడిచిపెట్టకుండా యుజిడి కనెక్షన్‌ను ఉచితంగా పొందాలని జివియంసి కమిషనర్ హరినారాయణన్ హితవు పలికారు. గురువారం ఆయన 25వ వార్డు వాడవీధి, లక్ష్మిటాకీస్ జంక్షన్, చిలకపేటలలో జ్వరం వచ్చి రికవరీ అయిన కుటుంబాలను పరామర్శించారు. వాడవీధిలో జ్వరంతో బాధపడుతున్న బాలుని తండ్రిని పరామర్శించి వివరాలు తెలుసుకొన్నారు. ప్లేట్ లెట్స్ కౌంట్ 2 లక్షలుగా ఉందని, జ్వరం రేష్ వలన ఆసుపత్రిలో ట్రీట్‌మెంట్ ఇస్తున్నట్లు బాలుని తండ్రి తెలిపారు. డెంగ్యూ కాదని, విషజ్వరమని ట్రీట్‌మెంట్ ఇచ్చి మందులు వాడాలని కమిషనర్ పేర్కోన్నారు. అదేవీధిలో టాయిలెట్స్ అవుట్‌లెట్‌ను యుజిడి కి కలపకుండా బహిరంగంగా వదిలివేయడాన్ని గమనించి తప్పనిసరిగా యుజిడి కనెక్షన్ పొందాలని, యుజిడి ని ఉచితంగా కనెక్షన్ ఇస్తామని కమిషనర్ పేర్కోన్నారు. 30 వేల కనెక్షన్లు లక్ష్యంగా జివియంసి చర్యలు తీసుకొంటోందని వివరించారు. పరిశుభ్రతకు, ఆరోగ్యానికి యుజిడి అవసరమని అభిప్రాయ పడ్డారు. యుజిడి కనెక్షన్ పొందకపోతే త్రాగునీటి కనెక్షన్ తొలగిస్తామని స్పష్టం చేశారు. సీజనల్ ఫీవర్స్ రాకుండా, లేకుండా అన్ని చర్యలు తీసుకొంటున్నట్లు వివరించారు. జ్వరం సోకిన వాడవీధిలో లార్వా దొరకలేదని తెలిపారు. ఫాగింగ్, స్ప్రేయింగ్ చేయించుకోవాలని కోరారు. అదేవిధంగా రోడ్ మార్జిన్స్‌ను శుభ్రపరచాలని ఆదేశించారు. ఇంటి పైకప్పులపై నున్న నీళ్ళ ట్యాంకులు, పనికిరానివస్తువులు, షెడ్స్ పై వినియోగంలో లేని సామగ్రిని తొలగించడం ద్వారా ఆరోగ్యం పొందాలని పేర్కోన్నారు.అనంతరం చిలకపేటలో మలేరియా వ్యాధిగ్రస్తురాలిని పరామర్శించి జాగ్రత్తలు తెలిపారు. అక్కడే ప్లాస్టిక్ డబ్బాలో లార్వాలు లభించడంతో మలేరియా సిబ్బందికి వారంరోజుల జీతం కట్‌చేయాలని పి.డి యుసిడిని ఆదేశించారు. మలేరియా సోకితే 14 రోజులపాటు పూర్తి కోర్సు వాడడం ద్వారా ఆరోగ్యం పొందాలని, మరల మలేరియా సోకకుండా ఉంటుందని పేర్కోన్నారు. ఆయా వీధులలో మురుగు కాలువలలో పూడిక తొలగించాలని ఆదేశించారు.

పర్యటనలో మూడవ జోన్ ప్రత్యేక అధికారి డి.శ్రీనివాసన్, జోనల్ కమిషనర్ చిట్టిబాబు, ఏ.యం.ఓ.హెచ్ డా.సుధాకర్, ఇ.ఇ గణేష్ కుమార్, యస్.ఐ నవీన్, మలేరియా అధికారులు, సిబ్బంది పాల్గోన్నారు.

## పట్టణాన్ని సుందరవనంగా తీర్చిదిద్దుతాం



విజయనగరం : పట్టణాన్ని సుందరవనంగా తీర్చిదిద్దడానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నామని విజయనగరం శాసనసభ్యురాలు మీసాల గీత, మున్సిపల్ చైర్‌పర్సన్ ప్రసాదుల రామకృష్ణ అన్నారు. గురువారం స్థానిక దాసన్నపేట రైతుబజారు నుండి బాలాజీ జంక్షన్ అంబేద్కర్ విగ్రహం వరకు గల రింగ్‌రోడ్డు మరమ్మతుపనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోటి 60 లక్షల వ్యయంతో ఆర్ అండ్ బి ఆధ్వర్యంలో రింగ్ రోడ్డు మరమ్మతు పనులను చేపడుతున్నామన్నారు. పట్టణంలో రోడ్ల విస్తరణ పనులను వేగవంతం చేస్తున్నామన్నారు. అమ్మవారి పండుగ నాటికి పెండింగ్‌లో ఉన్న పనులన్నింటినీ పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. పట్టణంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు.

పట్టణాభివృద్ధికి ప్రతీ ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో 16వ వార్డు కౌన్సిలర్ రౌతు పద్మ, తెలుగుదేశం పార్టీ నాయకులు రౌతు నర్సింహమూర్తి, సారిక వెంకటరమణ, ఆర్ అండ్ బి అధికారులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో సమస్యలను గుర్తించేందుకే గ్రామదర్శి

గొలుగొండ : గ్రామాల్లో సమస్యలను గుర్తించేందుకే గ్రామదర్శి కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యమని నర్సీపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ అడిగర్ల అప్పలనాయుడు అన్నారు. గురువారం కొత్తమల్లంపేట గ్రామంలో జరిగిన గ్రామదర్శి కార్యక్రమం నిర్వహించారు. ముందుగా గ్రామాలను సందర్శించి అక్కడ ప్రజల అవసరాలను గుర్తించారు. అనంతరం జరిగిన సమావేశంలో అప్పలనాయుడు మాట్లాడుతూ గ్రామాల్లో సమస్యలను వెంటనే తెలియజేయాలనానరు. ప్రజల అవసరాలను గుర్తించి పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి గోపిమోహన్, మండల స్థాయి అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## జగన్ కోసం మరిడమ్మకు పూజలు



మరిడమ్మకు పూజలు చేస్తున్న కోలగట్ల

విజయనగరం:స్థానిక 9వ వార్డులో వేంచేసియున్న మరిడమ్మ తల్లికి గురువారం ఎమ్మెల్సీ మరియు వైఎస్ఆర్ పార్టీ ఉత్తరాంధ్ర కన్వీనర్ కోలగట్ల వీరభద్రస్వామి ప్రత్యేక పూజలు చేశారు. జగన్ సంకల్పయాత్ర దిగ్విజయంగా పూర్తికావాలని కోరుకున్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రపంచరాజకీయాల చరిత్రలో జగన్ పాదయాత్ర ఒక మైలురాయి అని ఆయన అన్నారు.

## ధర్మసాగరంలో గ్రామదర్శిలో ఆర్డీవో

### నేటి గ్రామదర్శికి హాజరు కానున్న జేసి-2 సిరి

నర్సీపట్నం : ధర్మసాగరంలో గురువారం జరిగిన గ్రామదర్శినికి ఆర్డీవో వి.విశ్వేశ్వరరావు హాజరై అంగన్వాడీ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన స్థానికుల సమస్యలను తెలుసుకున్నారు. గ్రామంలో జరగాల్సిన పనులు, జరుగుతున్న పనులపై ఆరాతీశారు. గ్రామంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమం మండల ప్రత్యేకాధికారి బివి.రమణ, హౌసింగ్ అధికారులు నాయుడు, పిఆర్‌జెఇ అలేఖ్య, జేఇ మల్లేశ్వరి పాల్గన్నారు. కాగా నేడు గబ్బాడలో జరిగే గ్రామదర్శికి జేసి-2 సిరి హాజరు కానున్నారు.



హాస్టల్ విద్యార్థినులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం



అంగన్వాడీ కేంద్రాలను పరిశీలిస్తున్న ఆర్డీవో

## సమస్యల పరిష్కారమే గ్రామదర్శి ధ్యేయం



మాట్లాడుతున్న డిపిఒ కృష్ణకుమారి

నాతవరం : సమస్యల పరిష్కారమే గ్రామదర్శి ధ్యేయమని మండల ప్రత్యేకాధికారి, డిపిఒ కృష్ణకుమారి అన్నారు. గురువారం విబి.అగ్రహారం గ్రామంలో గ్రామదర్శి కార్యక్రమం నిర్వహించారు. ముందుగా గ్రామంలో పర్యటించి గ్రామస్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో డిపిఒ మాట్లాడుతూ గ్రామంలో సమస్యలను గ్రామదర్శినికి తెలియజేస్తే పరిష్కరిస్తామని చెప్పారు. పారిశుద్యం మెరుగుకు చర్యలు తీసుకుంటా మన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కనకారావు, ఎంపిడిఒ యాద గిరీశ్వరరావు, ఎంఇఒ అమృత కుమార్, మం డల శాఖ అధికారులు, మాజీ సర్పంచ్ చినతల్లి, ఎంపిటిసి జ్యోతి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఏఐవైఎఫ్ నాయకులు

## మున్సిపల్ స్థలాలు అన్యాక్రాంతం కాకుండా చర్యలు

### చైర్‌పర్సన్ ప్రసాదుల రామకృష్ణ

విజయనగరం : పట్టణంలో మున్సిపల్ స్థలాలు ఆక్రమణలకు గురికాకుండా చర్యలు తీసుకుంటున్నామని మున్సిపల్ చైర్‌పర్సన్ ప్రసాదుల రామకృష్ణ అన్నారు. గురువారం స్థానిక దాసన్నపేట పాత డిపిఇపి పాఠశాల చుట్టూ ప్రహారీగోడ నిర్మాణ పనులను చైర్‌పర్సన్ పర్యవేక్షించారు. ఆ స్థలం చుట్టూ ప్రహారీ గోడ నిర్మించి పార్కుగా తీర్చిదిద్దుతామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని మున్సిపల్ స్థలాలను గుర్తించి, వాటిచుట్టూప్రహారీ నిర్మిస్తున్నామన్నారు. మున్సిపల్ స్థలాలను ఆక్రమించినవారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే పట్టణంలో పార్కుల అభివృద్ధికి అధిక నిధులను మంజూరు చేయడం జరిగిందన్నారు. పట్టణంలో ఉన్న పార్కులన్నింటినీ అహ్లాదకరంగా తయారుచేస్తామన్నారు. పురపాలక సంఘం ఆధ్వర్యంలో పట్టణంలో నాలుగు వేల మొక్కలను నాటి వాటిని పెంచే బాధ్యతను కూడా తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ కనక మహాలక్ష్మి, టౌన్‌ప్లానింగ్ అధికారులు హరిదాసు, శోభన్‌బాబు, ఎంఇ మత్స్యరాజు, ఎఇ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సోమవారము ఛలో కలెక్టరేటు

### అగ్రిగోల్డ్ బాధితులకు పిలుపు



పరవాడ: అగ్రిగోల్డ్ బాధితుల డిమాండ్లను వెంటనే పరిరక్షించాలని అగ్రిగోల్డ్ బాధితుల సంక్షేమ సంఘం పరవాడ మండలము వారు పిలుపునిచ్చారు. అక్టోబర్ ఒకటోవ తేదీన రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరగబోయే మహా ధర్నాలో మండలములోగల ఎజెంట్లు, అగ్రిగోల్డ్ బాధితులు పాల్గొని జయప్రదము చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పైల సత్య నారాయణ, పైల హరేష్, బండారు వీరునాయుడు, బండారులక్ష్మి, సి.యచ్.నర్సిరంగ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

**మొదటి పేజీ తరువాయి**

## పోర్టు ఏర్పాటు చేద్దాం

ప్రభుత్వం వెంటనే చర్య తీసుకుంటే బాగుంటుందని సూచించారు.

ఇప్పటికే ప్రకాశం జిల్లాలో రామాయపట్నం పోర్టు ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. దీనికి సంబంధించి అన్ని రకాల ప్రతిపాదనలు సిద్దం చేసింది. ఈ తరుణంలో ఓడరేవులో పోర్టు ఏర్పాటుకు కేంద్రం నుంచి వచ్చిన లేఖను ప్రభుత్వ వర్గాలు పరిశీలిస్తున్నాయి.

## రేవంత్‌రెడ్డి నివాసంలో ఐటీ దాడులు

తరుణంలో ఐటీ దాడులు జరగడం కలకలం రేపింది. ఈ దాడులపై ఆయన ఇంకా స్పందించలేదు.

ముందే ఊహించిన రేవంత్

తన రియల్ ఎస్టేట్ సంస్థను లక్ష్యంగా చేసుకుని ఐటీ దాడులు జరిగే అవకాశం ఉందని రేవంత్‌రెడ్డి కొద్దిరోజుల క్రితమే వ్యాఖ్యానించారు. తనను ఎన్నికల ప్రచారంలో పాల్గొనకుండా చేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుట్ర పన్నుతున్నాయని ఆరోపించారు. ఈ క్రమంలో ఆయనపై ఐటీ దాడులు జరగడం రాజకీయంగా కలకలం రేపింది. కేసీఆర్ ప్రభుత్వం ప్రతిపక్ష పార్టీ నేతలపై కుట్రలకు తెరతీస్తోందని నేతలు ఆరోపిస్తున్నారు.

## ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని అన్ని జిల్లాలలోను వేగవంతం చేయాలి

ఇంటింటికి తిరిగి ఓటర్ల నమోదు పై అవగాహన కలిగిస్తుందన్నారు. సంతలు, రైల్వే, బస్సుస్టేషన్లు, షాపింగ్‌మాల్స్ తదితర అధిక జన సంచారం గల ప్రాంతాలలో స్విప్ బృందం విస్తృత ప్రచార కల్పించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ జి.సృజన, జెసి-2 డా.సిరి, చంద్రశేఖరరెడ్డి, అన్ని నియోజక వర్గాల ఇఆర్‌ఓలు, ఎలక్షన్ సూపరింటెండెంట్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ హయాంలో కరెంటు, నీటి కష్టాలు

మహిళలు పెద్దఎత్తున తరలివచ్చారు. రాజన్న తనయుడితో సెల్ఫీలు దిగేందుకు పోటీ పడగా... వారందరితో జననేత ఆత్మీయంగా చిరునవ్వులు చిందిస్తూ సెల్ఫీలు దిగారు.

## తీర్పు... కేసు బదిలీకి అంగీకరించని ధర్మాసనం

చెందిన వారి స్థానంలో కొత్తవారు వస్తారని వెల్లడించింది. 1994 నాటి ఎం ఇస్మాయిల్ ఫారూఖీ కేసులో తీర్పు దీనికి వర్తించబోదని త్రిసభ్య ధర్మాసనం తెలిపింది. ఈ కేసుకు సంబంధించి 1994లో ఇచ్చిన ఆదేశాలే కొనసాగుతాయని స్పష్టం చేసింది.

అయితే చీఫ్ జస్టిస్ దీపక్ మిశ్రా, జస్టిస్ అశోక్ భూషణ్ వాదనతో జస్టిస్ నజీర్ ఏకీభవించలేదు. 1994 నాటి తీర్పును పున:సమీక్షించాలని..కేసును విస్తృత ధర్మాసనానికి బదిలీ చేయాలనగా.. అన్ని ఆలయాలు, మసీదులు, చర్చిలకు సమాన ప్రాధాన్యమివ్వాలని మిగిలిన ఇద్దరు అభిప్రాయపడ్డారు. అయోధ్యలో వివాదాస్పద స్థలాన్ని మూడు భాగాలు చేయాలంటూ 2010లో అలహాబాద్ కోర్టు తీర్పును ఇచ్చింది. ఈ తీర్పును సవాల్ చేస్తూ.. హిందూ, ముస్లిం సంస్థలు సుప్రీంకోర్టులో పిటిషన్ వేశాయి. 1994లో నాటి తీర్పును పునఃసమీక్షించేందుకు విస్తృత ధర్మాసనానికి నివేదించాలని కోరుతూ దాఖలైన పిటిషన్లపై త్రిసభ్య ధర్మాసనం విచారణ జరిపింది.

## మైనార్టీలకు మంత్రివర్గంలో ఎందుకు స్థానం కల్పించలేదు

విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమానికి ఎలా వెచ్చిస్తారని నిలదీశారు. ఈ నిధులను విశ్వవిద్యాలయాల అభివృద్ధికి, పరిశోధనలకు వినియోగించాలని సూచించారు. రాష్ట్రంలో తెదేపా నేతలు మరుగుదొడ్ల నిర్మాణ పథకాన్ని కూడా ఆదాయ వనరుగా మార్చుకుని.. ఆ నిధులను కాజేస్తున్నారని కన్నా ఆరోపించారు. గోదావరి పుష్కరాల్లో తొక్కిసలాటపై సోమయాజులు కమిటీ ఇచ్చిన నివేదిక నిజమని... చంద్రబాబు నమ్ముతున్నారా? అని ప్రశ్నించారు. ఘటన జరిగి 72 గంటలు గడవకముందే అక్కడి సీసీ కెమెరాల దృశ్యాలు ఓ వైపు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేదని చెబుతున్న ముఖ్యమంత్రి.. ఇలాంటి దుబారా ఖర్చులు ఎందుకు చేస్తున్నారో ప్రజలకు చెప్పాలని కన్నా డిమాండ్ చేశారు.

## ఇష్టపూర్వక వివాహేతర సంబంధాలు నేరం కాదు

ఏ నిబంధన అయినా రాజ్యాంగపరమైనది కాదని వ్యాఖ్యానించింది. వివాహమైతే పురుషులు భార్యలను తమ ఆస్తిగా భావిస్తున్నారని ధర్మాసనం అభిప్రాయపడింది. అయితే వివాహేతర సంబంధాల కారణంతో విడాకులు తీసుకోవచ్చని, దాన్ని నేరంగా పరిగణించలేమని కోర్టు స్పష్టంచేసింది. వివాహేతర సంబంధాల చట్టంలోని పలు నిబంధనలను వ్యతిరేకిస్తూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. అయితే కేంద్రం చట్టాన్ని సమర్థిస్తూ వాదనలు వినిపించింది. వివాహేతర సంబంధం నేరంగా పరిగణిస్తేనే వివాహ పవిత్రతకు రక్షణ ఉంటుందని వాదించింది. అయితే కోర్టు ఆ వాదనతో అంగీకరించలేదు. ఇష్టపూర్వక శృంగారం నేరంగా పరిగణించడం రాజ్యాంగ విరుద్ధమని స్పష్టంచేసింది. సెక్షన్ 497 పురాతన చట్టమని తెలిపింది. చాలా దేశాలు ఈ తరహా చట్టాలను తొలగించాయని కోర్టు ఈ సందర్భంగా తెలియజేసింది.

ఒకరు ఎవరితో శృంగారం చేయాలి.. ఎవరితో చేయకూడదు అనే విషయాన్ని మరో వ్యక్తి నిర్ణయించకూడదని న్యాయస్థానం స్పష్టం చేసింది. మహిళ తనకు ఇష్టం ఉన్నవారితో గడిపితే నేరంగా భావించలేదని పేర్కొంది. వివాహం కాగానే భార్య తన ఆస్తిగా భర్త పరిగణించడం సరికాదని పేర్కొంది. దేశంలో జరుగుతున్న అనేక పరిణామాలు, కేసులను దృష్టిలోకి తీసుకున్న ధర్మాసనం ఈ మేరకు తీర్పు వెలువరించింది. ఇష్టపూర్వకంగా కొనసాగే వివాహేతర సంబంధాలపైనా కేసులు నమోదు చేయాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది.

## అంబరాన్నంటిన ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలు



విశాఖపట్నం: ప్రపంచ పర్యాటక దినోత్సవ సందర్భంగా విశాఖ సాగర తీరంలో గురువారం సాయంత్రం నిర్వహించిన సంబరాలు అంబరాన్ని అంటాయి. రాష్ట్ర పర్యాటక శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో విశాఖ సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతిభింబించే విధంగా జిల్లాలోని మైదాన, గిరిజన ప్రాంత కళాకారులు ప్రదర్శించిన సాంస్కృతి కార్యక్రమాలు ఈ వేడుకల్లో ప్రత్యేక అకర్షణగా నిలిచాయి. రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు ఈ వేడుకలకు ముఖ్యఅతిధిగా హాజరై జ్యోతి ప్రజ్వలనతో వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విశాఖను ప్రముఖ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు జిల్లాలో పర్యాటక ప్రాంతాల అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన పెద్దఎత్తున నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విశాఖలో పర్యాటరంగ అభివృద్ధికి సహకరిస్తున్న వారందరికి మంత్రి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ టూరిజం డిజిటల్ ట్రాన్సుఫార్మేషన్ అనే థీముతో ఈ ఏడాది ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని జరుపుకోవడం జరుగుచున్నదన్నారు. జిల్లాలో రెలిజియస్, హెరిటేజ్, రూరల్ టూరిజనాన్ని అభివృద్ధి పర్చేందుకు పలు చర్యలు చేపట్టినట్లు ఆయన తెలిపారు.

ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా పలు పాఠశాలల విద్యార్థులకు నిర్వహించిన ఎస్సే, ఎలక్యూషన్, డిబేట్ తదితర పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ విజేతలుగా నిలిచిన విద్యార్థులకు మరియు జిల్లాలో పర్యాటకరంగం అభివృద్ధికి, పర్యాటకులు పెద్దఎత్తున జిల్లాకు రావడానికి సహకరిస్తున్న పలు సంస్థల ప్రతినిధులకు మంత్రి ప్రసంశా పత్రాలు, జ్ఞాపికలు అందచేశారు. శాసనమండలి సభ్యులు పివిఎన్ మాధవ్, విఎంఆర్‌డిఎ ఉపాధ్యక్షులు పి.బసంత్ కుమార్, పర్యాటక శాఖ రీజనల్ డైరెక్టర్ రాధాకృష్ణమూర్తి, జిల్లా పర్యాటక అధికారి పూర్ణిమాదేవి తదితరులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు.

# బుచ్చిరాజుపాలెంలో ఎమ్‌పిఎమ్ ట్రస్టు వైద్య శిభిరం



విశాఖపట్నం : రాష్ట్ర శాసన మండలి సభ్యుడు డాక్టర్ ఎమ్.వి.వి.ఎస్. మూర్తి ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్న ఎమ్.పి.ఎమ్. ట్రస్టు ఇటీవల ఎన్‌టిఆర్ సేవా సమితి ట్రస్టుతో కలసి గురువారం 67వ వార్డు బుచ్చిరాజపాలెంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.డెంగ్యూ, మలేరియా వ్యాధుల నివారణకు ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు రోగులకు వైద్యసేవలు అందించారు.పరిసరాల పరిశుభ్రత వలన కలగే ప్రయోజనాలను వివరిస్తూ స్థానికులకు పలు సూచనలు ఇచ్చారు.ఈ ఉచిత వైద్య శిబిరాల ద్వారా ప్రజలు తమ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకునే వీలు కలుగుతుందని, సకాలంలో వైద్యం పొందడానికి అవకాశం ఉంటుందని ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు. అన్ని వర్గాల ప్రజలకు కార్పొరేట్ వైద్యాన్ని ఉచితంగా అందించడమే లక్ష్యంగా ఎమ్‌పిఎమ్ ట్రస్టు ఉచిత వైద్య శిబిరాల నిర్వహణపై దృష్టి నిలిపిందన్నారు. కలుషిత వాతావరణం కారణంగా కంటి సమస్యలతో పాటు వివిధ రకాల రోగాలతో సతమతమవుతున్న స్థానికులు ఈ వైద్య సేవలు పొందాలన్నారు.ఈ శిభిరంలో మూత్రపిండాల సమస్యలు, స్త్రీలసమస్యలు, క్షయ, మోకాళ్ళలో ఆరుగుదల, గుండె జబ్బులకు, పరీక్షలు జరిపారు.

గీతం దంత వైద్య కళాశాల ఆసుపత్రి, జిమ్‌సర్ ఆసుపత్రి వైద్య నిపుణులు, పెద్ద ఎత్తున సిబ్బంది వైద్య శిబిరాలలో పాల్గొన్నారు. కాగా గురువారం దంత పరీక్షలు 200 మందికి, కంటి వైద్య పరీక్షలు 230 మందికి, స్త్రీ సంబంధిత పరీక్షలు 200 మందికి, సాధారణ పరీక్షలు 250 మందికి నిర్వహించినట్లు ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా రోగులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో తెలుగు దేశం నాయుకులు నమ్మి వెంకట కృష్ణ యాదవ్ ఎన్ అనుషా, ఎన్.భవాని ట్రస్ట్ నిర్వాహకులు ఆళ్ళ శ్రీనివాసు, పి.వి.రామారెడ్డి, శంకరావు, తదితరులు పాల్గొన్నారు.

# శతశాతం సర్వయిలెన్స్ నిర్వహించండి

## - కమిషనర్ హరినారాయణన్



విశాఖపట్నం : ప్రజారోగ్య, మలేరియా సిబ్బమది ఏక్టివ్ మరియు ప్యాసివ్ సర్వయిలెన్స్‌ను నిర్వహించడం ద్వారా శానిటైజేషన్ లక్ష్యం పూర్తి చేయాలని జివియంసి కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. నాలుగవ జోన్ 31, 33, 37 వార్డులలో గురువారం పర్యటించి పలు సూచనలు చేశారు. 33వ వార్డు గవర కంచరపాలెంలో అమ్మాయికి డెంగూ సోకి రికవరీ అయినందున ఆమెను కమిషనర్ పరామర్శించారు. అపార్ట్‌మెంట్ పరిసరాలు, మెట్ల క్రింద, టెర్రాస్ పై భాగంలో నీరు, చెత్త నిల్వ లేకుండా చూడాలని కోరారు. దోమల వ్యాప్తికి కారణమైన నీరు చెత్తలను తొలగించాలని పేర్కొన్నారు. తదుపరి 37వ వార్డు బర్మాక్యాంప్ శ్రీనివాసనగర్‌లో డెంగూ వ్యాధి సోకిన బాలిక కుటుంబాన్ని పరామర్శించడానికి వెళ్ళగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు తెలిపారు. మలేరియా సిబ్బంది ఆ వీధిని ఎప్పుడెప్పుడు సందర్శించినది స్టైక్సిలింగ్ ను పరిశీలించారు. అనంతరం టెర్రాస్ పైకి వెళ్ళి వాటర్ ట్యాంకులను పరిశీలించగా ఒక ట్యాంకుకు మూత లేకపోవడం, లార్వాలు వృద్ధి చెందే అవకాశం ఉండడంతో మందలించారు. సర్వయిలెన్స్‌లో లోపం, గ్యాప్ లేకుండా చూసుకోవాలని ఏ.యం.ఓ.హెచ్ డా.మురళీమోహన్‌ను ఆదేశించారు. తదుపరి 31 వ వార్డు సుబ్బలక్ష్మి నగర్‌లో ప్రజా మరుగుదొడ్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

ప్రజలు వారి గృహాలు, వాకిలిం పెరడు తో బాటుటెర్రాస్, షెడ్స్‌లో ఎటువంటి చెత్త, పనికిరాని వస్తువులు నిల్వ చేయకుండా తొలగించాలని విజ్ఞప్తి చేశారు. ఖాళీ స్థలాలు, పాడుబడిన గృహాలలో చెత్త, పనికిరాని వస్తువులు నిల్వ చేయరాదని, చేస్తే వాటిని తొలగించాలని సిబ్బందిని ఆదేశించారు.

పర్యటనలో జోనల్ ప్రత్యేక అధికారి విజయ్‌మనోహర్, ఏ.యం.ఓ.హెచ్ డా.మురళీమోహన్, యస్.యస్ శివకుమార్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ పాండు, మలేరియా అధికారి రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

# రాజనీతిజ్ఞుడు బి.ఎన్ శర్మ మృతి

## - రావ్ బహదూర్ సర్ బి.ఎన్ శర్మకు ఈయన మనుమడు



విశాఖపట్నం : రావ్ బహదూర్ సర్ బి.ఎన్ శర్మ మనుమడు రాజనీతిజ్ఞుడు, పరోపకారి బి.ఎన్ శర్మ గురువారం ఉదయం మృతిచెందారు. ఆంధ్రవిశ్వవిద్యాలయం ఆవిర్భావానికి కృషిచేసి, ఆంధ్ర మహాసభ వ్యవస్థాపక అద్యక్షుడు, కౌన్సిల్ ఆఫ్ స్టేట్, ఇండియా అద్యక్షుడుగా సేవలందించిన రావ్ బహదూర్ సర్ బి.ఎన్ శర్మ మనుమడు ఈయన. ఈయన కాలంలోనే ఆంధ్రవిశ్వవిద్యాలయం బిల్ అనుమతి పొందింది. వీరి కుటుంబ సభ్యులు ఏయూకు విలువైన భూములను అందించారు. బి.ఎన్ శర్మ 1938వ సంవత్సరంలో జన్మించారు. న్యాయ కోవిదులు వేపా రామేశమ్‌కు బి.ఎన్ శర్మ బంధువు. బిఎన్ శర్మకు భార్య కామేశ్వరి, కుమారులు మహదేవ శాస్త్రి, వెంకటేష్ కుమార్తె జానకి మాధవిలు సోదరి వి.సీతాలక్ష్మి, సోదరుడు బి.రామేశం ఉన్నారు. బి.ఎన్ శర్మ మృతికి ఏయూ పూర్వ రెక్టార్ ఆచార్య ఏ.ప్రసన్న కుమార్, వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు, రిజిస్ట్రార్ ఆచార్య కె.నిరంజన్, విభాగాధిపతి ఆచార్య పి.బాబి వర్ధన్, మీడియా రిలేషన్స్ అసోసియేట్ డైరెక్టర్ డాక్టర్ చల్లా రామక్రిష్ణ తదితరులు సంతాపం తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తంచేశారు.

# మర్రిపాలెం సురక్ష అస్పత్రి లో అగ్నిప్రమాదం...

## - ఎ.సి అవుట్ డోర్ సర్విస్ చేస్తుండగా ప్రమాదం ... టెక్నీషన్ కి గాయాలు ... మంటలను అదుపు చేసిన అగ్నిమాపక సిబ్బంది ..... పరిస్థితిని సమీక్షించిన ఎయిర్ పోర్టు పోలీసులు ...



కంచరపాలెం : జీవీఎంసీ 40 వ వార్డు మర్రిపాలెం ప్రధాన రహదారి వద్ద నున్న సురక్ష అస్పత్రి లో గురువారం ఉదయం అగ్ని ప్రమాదం సంభవించింది.

ఈమేరకు ఆస్పత్రి టెర్రస్ మీద ఉన్న సెంట్రల్ ఎ .సి కంప్రెషర్ మరమత్తులు నిర్వహిస్తు ఉండగా ఒక్క సారిగా మంటలు చెలరేగాయి .

ఈక్రమంలో ఎ .సి మెకానిక్ కు స్వల్ప గాయాలు కావటంతో ఆస్పత్రి సిబ్బంది అతడికి ప్రథమ చికిత్సను అందించి మంటలను అదుపు చేసే ప్రయత్నం చేసారు . విశయం తెలుసుకున్న అగ్ని మాపక సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని మంటలను పూర్తి స్థాయిలో అదుపు చేశారు . సార్ట్ సర్కిట్ వలనే మంటలు వ్యాపించినట్లు మర్రిపాలెం ఫైర్ స్టేషన్ ఎస్ .ఎఫ్ .ఓ పి. సింహచలం తెలిపారు .

విశయం తెలుసుకున్న ఎయిర్ పోర్ట్ స్టేషన్ సి.ఐ మళ్ళాశేషు పరిస్థితిని సమీక్షించారు . ప్రమాదానికి సంబందించి స్థానికుల వద్ద వివరాలు సేకరించారు .

# డెంగ్యూ వ్యాధిపట్ల అప్రమత్తంగా ఉండాలి



గాజువాక: డెంగ్యూవ్యాధిపట్ల ప్రజలు అప్రమత్తగా ఉండాలని గాజువాక జనసేన నాయకులు తిప్పల రమణారెడ్డి సూచించారు. గురువారం జీవీయంసీ 50వవార్డులో జనసేనపార్టీ ఆధ్వర్యంలో పలు ప్రాంతాలను పర్యటించి దోమలపై దండయాత్ర, డెంగ్యూ వ్యాధి పట్ల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సంద ర్భంగా రమణారెడ్డి మట్లాడుతూ దోమలవలన ప్రజలు అనేక ఇబ్బందులకు లోనవుతున్నారని, అనారోగ్యంపాలె చివరకు ప్రాణాలకే ముప్పు వాటిల్లుతుందని, ప్రజలందరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆరోగ్యం పట్ల శ్రద్ధవహించాలని ప్రజలకు సూచించారు. మంచినీటి తొట్టెలను, కాలువలను పరిశు భ్రంగా ఉంచుకోవాలని అన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంవలన రోగాలబారినపడే అవకాశం ఉండదన్నారు. జ్వరాన్ని అశ్రద్ధచేయవద్దని వెంటనే వైద్యులను సంప్రదించాలని తెలిపారు. ఈ కర్యాక్రమంలో జనసేనపార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించండి

## - మంత్రి గంటాకు వి.జె.ఎఫ్. వినతి- మంత్రి కాల్వతో చర్చించిన గంటా



విశాఖపట్నం : జిల్లాలో జర్నలిస్టుల పెండింగు సమస్యలను తక్షణమే పరిష్కరించాలని వైజాగ్ జర్నలిస్టుల ఫోరమ్ కార్యవర్గం రాష్ట్ర మానవ వనరులభివృద్ధి శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావును కోరింది. ఈ మేరకు గురువారం ఉదయం మంత్రి గంటాను ఆయన నివాసంలో వైజాగ్ జర్నలిస్టుల ఫోరమ్ కార్యవర్గం పలు సమస్యలపై వినతిపత్రం సమర్పించింది. ప్రభుత్వం జర్నలిస్టులకు కేటాయించిన త్రీబెడ్ రూమ్ హౌసింగ్ సంబంధించి ఇప్పటి వరకు కనీసం వెబ్‌సైట్ సరిగ్గా ప్రారంభం కాలేదని ఫోరమ్ అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు మంత్రి గంటాకు తెలియజేశారు. దీనితో జిల్లాలో అనేకమంది జర్నలిస్టులు ఇప్పటివరకు హౌసింగ్‌కు ధరఖాస్తు చేసుకోలేకపోయారన్నారు. అదేవిధంగా హెల్త్‌ఇన్సూరెన్సుకు జర్నలిస్టులు ప్రీమియం సొమ్ము చెల్లించినా ఇప్పటివరకు కార్డులు సరిగ్గా పనిచేయడం లేదన్నారు. అనేక హాస్పటల్స్‌లో హెల్త్ ఇన్సూరెన్సు పథకం సక్రమంగా అమలుకావడం లేదని మంత్రికి తెలియజేశారు. ప్రీమియం చెల్లించినప్పటికీ జర్నలిస్టులు సొంతంగానే సొమ్ములు ఖర్చుపెట్టి వైద్యం చేయించుకోవాల్సి వస్తుందని, అదేవిధంగా జర్నలిస్టుల ప్రమాద భీమా కార్డులు కూడా నేటివరకు అందలేదని మంత్రి గంటాకు తెలిపారు. ప్రీమియం చెల్లించి నెలలు గడుస్తున్నా ప్రమాద భీమా కార్డులు అందకపోవడంపై మంత్రి గంటా కూడా ఒకింత ఆశ్చర్యానికి లోనయ్యారు. జర్నలిస్టులతో ప్రీమియం కట్టించుకొని కార్డులు ఇవ్వకపోతే ఎలా అంటూ మంత్రి గంటా కూడా అధికారులను అక్కడ నుంచే ప్రశ్నించారు. అనంతరం ఆయా సమస్యలను సమాచార మంత్రి కాల్వ శ్రీనివాసుల దృష్టికి గంటా తీసుకువెళ్లారు. దీనితో మంత్రి కాల్వ స్పందించి విశాఖ జిల్లాలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి సమాచార పౌరసంబంధాల శాఖ జాయింట్ డైరెక్టర్ కిరణ్‌కు బాధ్యతలు అప్పగిస్తున్నామన్నారు. వీలైనంత త్వరలో ఆయా సమస్యలు పరిష్కరిస్తామని మంత్రి కాల్వ గంటా ద్వారా వి.జె.ఎఫ్.కు హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వి.జె.ఎఫ్. కార్యదర్శి ఎస్. దుర్గారావు, ఉపాధ్యక్షులు ఆర్. నాగరాజుపట్నాయక్, జాయింట్ సెక్రటరీ దాడి రవికుమార్, కార్యవర్గసభ్యులు ఎం.ఎస్.ఆర్. ప్రసాద్, ఇరోతి ఈశ్వరరావు, దొండా గిరిబాబు, వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# బాల్యవివాహాలు లేని భారతదేశం కావాలి

## సిఎంసిజే రాష్ట్ర కోఆర్డినేటర్ అనంతలక్ష్మి ఆకాంక్ష



నర్సీపట్నం : బాల్యవివాహాల నిరోధానికి యుత నడుంబిగించాలని చిల్డ్రన్ మూమెంట్ ఫర్ క్లైమేటు జిస్టస్ రాష్ట్ర కోఆర్డినేటర్ టి.అనంతలక్ష్మి పిలుపునిచ్చారు. కాలేజీ, హైస్కూల్ విద్యార్థులకు హాస్టల్‌లో అవగాహన కల్పించారు. సీఫా కోఆర్డినేటర్ రాము, రామలక్ష్మి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అనంతలక్ష్మి మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులు, కట్న పిశాచాల వలన నేటికి బాల్యవివాహాలు జరగడం అందరికీ బాధాకరమన్నారు. భవిష్యత్ భారతం అంధకారమయం కాకుండా ఉండాలంటే రక్తహీనతతో మహిళలు మంచాన పడకుండా ఉండాలంటే బాల్యవివాహాలు ఆపాలన్నారు. 13 జిల్లాలోనూ మూడు క్లస్టర్లుగా 15 మంది సిఎంసిజె కార్యకర్తలు ఒక్కటిగా వెళ్లి అక్కడ ఉండే స్థానిక ఎన్జీఒల సంస్థలు కలిసి పల్లెల్లోనూ, పాఠశాలల్లోనూ అవగాహన కల్పించడంలో భాగంగా ఈ జిల్లాకు రావడం జరిగిందన్నారు. విస్తృత ప్రచారం ద్వారానే దీన్ని ఆపి బాల్యవివాహాలు లేని భారతదేశంగా చూడాలని ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిఎంసిజె సభ్యులు అనూష, జీవన్, నాని, రమణ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రన్న పెళ్లి కానుకకు దరఖాస్తులు

కొయ్యూరు : ఈ ఏడాది ఏప్రిల్ తర్వాత వివాహనం చేసుకున్న వారు చంద్రన్న పెళ్లి కానుక కోసం దరఖాస్తు చేసుకోవచ్చని సమాయ గిరిజన సంక్షేమాధికారి(ఏటిడబ్ల్యూఒ) ఎన్.శ్రీనివాస్ తెకలిపారు. గతంలో దరఖాస్తు చేసుకోనివారికి ఇప్పుడు చేసుకునే వీలు కల్పించారన్నారు. వచ్చే నెల 24 వరకు దరఖాస్తులు చేసుకునేందుకు గడువు ఉందన్నారు. వివాహ ఫొటోలు, శుభలేక, గిరిజన దృవీకరణ పత్రం, ఆధార్ కార్డులు, బ్యాంకు ఖాతాను జత చేయాలన్నారు. వాటిని పరిశీలించి కమిషనర్‌కు పంపిస్తామని చెప్పారు. అక్కడ నుంచి వాటిని పేదరిక నిర్మూలన సంస్థ(సెర్ప్)కు పంపిస్తామని చెప్పారు. దరఖాస్తు గడువు ముగిసి వెంటనే పరిశీలన ప్రక్రియను వేగవంతం చేస్తామన్నారు.

## ఆదరణకు దరఖాస్తుల ఆహ్వానం

రోలుగుంట : ఆదరణ పథకానికి సంబంధించి మండలంలో అర్హులు ఉంటే దరఖాస్తు చేసుకోవాలని ఎంపిడిఒ కె.శచీదేవి సూచించారు.

ఈ మేరకు ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ అర్హులైన వారు మీ సేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఎంపికైన వారికి ప్రభుత్వం రూ.10వేలు, రూ.20వేలు, రూ.30వేల చొప్పున రాయితీపై పనిముట్లు అందజేస్తుందని చెప్పారు.

## నేటి నుంచి ఆశ్రమ ఆరోగ్య వాలంటీర్ల ఆందోళన

కొయ్యూరు : పాఠశాలలు తెరచి నాలుగు పూర్తి కావస్తున్నా తమ సమస్యలు పరిష్కారం కాలేదని మండలంలో ఆశ్రమ పాఠశాలల్లో పని చేస్తున్న ఆరోగ్య వాలంటీర్ల సంఘం నేత ఎస్.కిరణ్ అన్నారు. దీనిపై ఈ నెల 28 నుంచి పాడేరు ఐటిడిఎ కార్యాలయం ఎదుట ఆందోళన చేయనున్నట్లు తెలిపారు. ఇంత వరకు తమకు నియామకపత్రాలు రాలేదన్నారు. తాము ఎవరి ఆదీనంలో ఉన్నామో తెలియని పరిస్థితి నెలకొందని చెప్పారు. గిరిజనసంక్షేమ అధికారులను అడిగితే సంబంధం లేదని చెబుతున్నారని, అటు స్పర్ఫ్ నుంచి ఎలాంటి ఆదేశాలు రాలేదన్నారు. దీనిపై గతంలో ఎమ్మెల్యే ఈశ్వరికి విజ్ఞప్తి చేస్తే పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. ఇంత వరకు ఆమె కూడా సమస్యను పరిష్కరం చేయలేదన్నారు.

## నెలాఖరులోగా ఓపెన్ స్కూల్ ఫీజు చెల్లించాలి

యలమంచిలి రూరల్ : ఓపెన్ స్కూల్ పదో తరగతి, ఇంటర్మీడియేట్ పరీక్ష ఫీజును ఈ నెలాఖరులోగా చెల్లించాలని మున్సిపల్ కమిషనర్ ప్రసాదరాజు తెలిపారు. ఆన్‌లైన్ ద్వారా 10వ తరగతి ఫీజు రూ.121, ఇంటర్మీడియేట్‌కు రూ.221 చెల్లించాలన్నారు. అపరాద రుసుం రూ.100తో అక్టోబర్ నెలాఖరు నాటికి చెల్లించాలన్నారు. ఆసక్తి గల వారు ధర్మవరం కాలనీలోని మెప్మా కార్యాలయంలో సంప్రదించి రిజిస్టర్ చేయించుకోవాలని తెలిపారు.

## సిఎం కప్ పోటీల్లో ఆల్ రౌండర్‌గా మేడివాడ విద్యార్థులు

రావికమతం : అండర్-14, 17 బాలబాలికల సిఎం కప్ పోటీల్లో మేడివాడ విద్యార్థులు ఆల్ రౌండర్‌గా నిలిచారు. ఏకంగా 14 విభాగాల్లో ప్రథమస్థానం, 6 విభాగాల్లో ద్వితీయ స్థానం సాధించారు. అండర్-14 బాలుర విభాగంలో ఖోఖో, టెన్నికాయిట్, 100 మీటర్ల పరుగు, హైజంప్‌లో ప్రథమ స్థానంలోనూ, త్రోబాల్, 600 మీటర్ల పరుగులో ద్వితీయ స్థానంలోనూ నిలిచారు. అండర్-17 బాలుర విభాగంలో ఖోఖో, టెన్నీకాయిట్, 100 మీటర్ల పరుగులో ప్రథమ స్థానం, వాలీబాల్, షార్టుపుట్‌లో ద్వితీయ స్థానంలోనూ నిలిచారు. అలాగే అండర్‌14 బాలికల విభాగంలో ఖోఖో టెన్నికాయిట్‌లో ప్రథమ స్థానంలోనూ వాలీబాల్‌లో ద్వితీయ స్థానంలోనూ నిలిచారు. అండర్‌17 బాలికల విభాగంలో వాలీబాల్, టెన్నికాయిట్, 100 మీటర్ల పరుగు, లాంగ్ జంప్‌లో ప్రథమ స్థానం, ఖోఖో ద్వితీయ స్థానంలోనూ నిలిచి ప్రతిభ కనబర్చారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను హైస్కూల్ హెచ్‌ఎం ఎం.జయలక్ష్మి, పిఈటి దాసు, ఉపాధ్యాయులు అభినందించారు.

## హస్త కళాకారులకు రాష్ట్ర స్థాయి పురస్కారాలు

యలమంచిలి రూరల్ : లక్కబొమ్మల తయారీకి ప్రసిద్దిగాంచిన మండలంలోని ఏటికొప్పాకకు చెందిన హస్తకళాకారుడు లక్కోజు త్రిమూర్తులకు రాష్ట్ర స్థాయి పురస్కారం వరించింది. అంకుడు కర్ర, లక్కను ఉపయోగించి అందంగా రూపొందించిన పల్లకి బొమ్మ అందరిని ఆకట్టుకుంది. దీంతో రాష్ట్ర హస్తకళల చైర్మన్ పాలిప్రసాద్, లేపాక్షి జనరల్ మేనేజర్ లక్ష్మీనాథ్‌ల ద్వారా ఈ అవార్డు అందుకున్నారు. ఏటికొప్పాకలో త్రిమూర్తుల గత 12 సంవత్సరాలుగాలక్కబమ్మల తయారీనే వృత్తిగా ఎంచుకొని కుటుంబాన్ని నెట్టుకొస్తున్నారు.

రాష్ట్ర హస్తకళల సంస్థ ఆధ్వర్యంలో గత ఏడాది నిర్వహించిన పోటీలకు అండుకు కర్ర, లక్కను ఉపయోగించి 15 అంగుళాల పొడువు, 8 అంగుళాలవెడల్పు సైజు, ఉడ్‌పై ఇరవై రోజుల పాటు శ్రమించి పల్లకిపై పెళ్లి కూతురిన్న మోస్తున్నట్లు, మేళతాళాలతో ఊరేగుతున్నట్లు రూపొందించి పంపించారు. దీంతో ఈ బమ్మలకు అవార్డు దక్కింది.

# సర్దార్ భగత్‌సింగ్ జయంతి ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

నర్సీపట్నం : విప్లవ వీరుడు, భారతమాతా ముద్దు బిడ్డ విద్యార్థులకు, యువతకు స్ఫూర్తిప్రధాత సర్దార్ భగత్‌సింగ్ 112వ జయంతి ఉత్సవాలకు సంబంధించిన గోడపత్రికను ఏఐవైఎఫ్ నాయకులు గురువారం ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు జి.రాధాకృష్ణ మాట్లాడుతూ భగత్‌సింగ్ జయంతి ఉత్సవాల్లో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అలాగే విద్యార్థులకు, యువత భగత్‌సింగ్ స్ఫూర్తితో ఈ దేశంలో ఉన్న అవినీతి, దోపిడిని నిర్మూలించే విధంగా ఆలోచనలు చేయాలని, ప్రభుత్వం భగత్‌సింగ్ జయంతి, వర్థంతులను అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి అమర్, ఏఐవైఎఫ్ నర్సీపట్నం పట్టణ నాయకులు ఎ.రామకృష్ణా, వై.పవన్, హేమంత్, అభి తదితరులు పాల్గొన్నారు.

విజయభాను

సంపాదకీయం

# ఆధార్‌పై సమతూకం

ఆధార్ రాజ్యాంగ బద్ధతపై, గోప్యత పరిరక్షణపై సుప్రీంకోర్టు రాజ్యాంగ పీఠం ఇచ్చిన తీర్పు చరిత్రాత్మకమైనది. ప్రభుత్వ దృక్కోణంలో ఆధార్ అవసరాన్ని గుర్తిస్తూనే, గోప్యతా పరిరక్షణకు సంబంధించిన పౌరుల ఆందోళనలను కూడా రాజ్యాంగ పీఠం అర్థం చేసుకున్నది. ఆధార్ రాజ్యాంగబద్ధమైందని అంటూనే, వ్యక్తిగత వివరాల భద్రతకు భరోసా ఇచ్చింది. ఆధార్ చట్టంలోని కొన్ని నిబంధనలను కొట్టివేస్తూనే, రాజ్యాంగానుగుణంగా ప్రభుత్వ లక్ష్యం నెరవేరే లా భాష్యం చెప్పింది. వ్యక్తిగత గోప్యత, ప్రభుత్వ అనివార్యత, విస్తృత ప్రజా ప్రయోజనాలు అనే అంశాలను దృష్టిలో పెట్టుకొని తదనుగుణమైన కోణాల్లో తీర్పును వెలువరిస్తున్నట్టు వివరించింది. ఆధార్ రూపకల్పన వెనుక విస్తృత ప్రజా ప్రయోజనాలున్నాయనే వాదనను ఆమోదిస్తూనే, వ్యక్తిగత గోప్యతకు సంబంధించిన ఆందోళన సమసిపోయేవిధంగా వ్యాఖ్యానించింది. పౌరుల వివరాలు పరాధీనం కాకుండా జాగ్రత్తలు ఉండాలని సూచించింది. ఆధార్ పేర సేకరించే వివరాలు పరిమితంగా ఉండాలని పేర్కొన్నది. అది ప్రజా ప్రయోజనాలు నెరవేర్చడానికి అనువైన సాధనమే అయి ఉండాలె. ఆధార్‌పై పెల్లుబికిన ఆందోళనలతో పోలిస్తే, అవసరాలు ప్రధానమైనవని న్యాయస్థానం అభిప్రాయపడ్డది. అయితే డేటా పరిరక్షణ కోసం పార్లమెంటు వెంటనే చట్టం చేయాలని ఆదేశించింది. ప్రధాన న్యాయమూర్తి దీపక్ మిశ్రా నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల రాజ్యాంగ పీఠం ఈ తీర్పును వెలువరించింది. రాజ్యాంగపీఠం ఆధార్ చట్టంలోని వ్యక్తిగత గోప్యతకు భంగం కలిగించే నిబంధనలను కొట్టివేసింది. ఏయే అంశాల్లో ఆధార్ అనుసంధా నం అవసరమనేది స్పష్టంగా సూచించింది.

పాన్‌కార్డ్, ఆదాయపన్ను వివరాల సమర్పణ తో పాటు ప్రభుత్వ సబ్సిడీలు, సంక్షేమ పథకా లు ఉపయోగించుకునే క్రమంలో ఆధార్ తప్పనిసరి పేర్కొన్నది. అయితే పాఠశాల ప్రవేశాల కు, మొబైల్ నెంబర్లకు, ప్రవేశ పరీక్షలకు ఆధార్ అనుసంధానం అవసరంలేదని స్పష్టం చేసింది. ప్రైవేట్ సంస్థలు కూడా ఆధార్ డేటా ఉపయోగించుకోకూడదని వివరించింది. బ్యాంకులకు ఆధార్ అనుసంధానం అవసరం లేదు. అయితే పాన్‌కార్డ్ ద్వారా పరోక్ష అనుసంధానం ఏర్పడుతుంది. వ్యక్తిగత వివరాలను వెల్లడించవచ్చునని న్యాయస్థానం ఆదేశం మేరకు పొందవచ్చుననే 33(1) సెక్షన్ విషయంలో, మొదట వ్యక్తికి తన వాదన వినిపించుకునే అవకాశం ఇవ్వాల ని పేర్కొన్నది. జాతీయ భద్రతా ప్రయోజనాల దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం సంయుక్త అధికారి కన్నా తక్కువ కానీ అధికారి ఆదేశం మేరకు వ్యక్తిగత ధ్రువీకరణ, డేటా బయట పెట్టవచ్చుననే 33(2) సెక్షన్‌ను కొట్టివేసింది. తన డేటా లీక్ అయిందని లేదా దుర్వినియోగమైందని పౌరుడు ఫిర్యాదు చేయకుండా నిరోధించే 47 సెక్షన్‌ను రాజ్యాంగపీఠం కొట్టివేయడం గమనార్హం. వ్యక్తిని ధ్రువీకరించుకోవడానికి ఆధార్ డేటాను కార్పొరేట్ సంస్థ లేదా వ్యక్తి ఉపయోగించుకోవచ్చు ననే 57 సెక్షన్‌ను కూడా కొట్టివేయడం ద్వారా గోప్యత పరిరక్షణకు ప్రాధాన్యం ఇచ్చింది. ఆరు నెలలకు మించి ధ్రువీకరణ రికార్డులు దాచిపెట్టకూడదని సూచించింది. దీంతో పౌరుల వివరాలు భారీ ఎత్తున కూర్చిపెట్టి విశ్లేషించే అవకాశం లేకుండా చేసింది. ఈ తీర్పు తో వ్యక్తిగత గోప్యత పరిరక్షణ ప్రాధాన్యాన్ని కూడా గుర్తించినట్టయింది. అయితే ఆధార్ బిల్లును కేంద్ర ప్రభుత్వం రాజ్యసభను పక్కనపెట్టి ఆమోదించుకున్న తీరు మాత్రం అభ్యంతరకరమైనదే. ఆధార్ బిల్లును ద్రవ్య బిల్లుగా గుర్తించి ఆమోదించడాన్ని రాజ్యాంగ పీఠం సమర్థించింది. కానీ ఐదుగురు సభ్యుల ధర్మాసనంలో- జస్టిస్ చంద్రచూడ్ మాత్రం ద్రవ్యబిల్లుగా గుర్తించడాన్ని వ్యతిరేకిస్తూ, విడిగా తీర్పును వెలువరించారు. ద్రవ్యబిల్లుగా గుర్తించడాన్ని సవాల్ చేస్తూ ఏడుగురు సభ్యుల విస్తృత ధర్మాసనం సమీక్షించాలని న్యాయస్థానాన్ని కోరుతామని కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. ఇతర బిల్లులకు ద్రవ్యబిల్లుకు తేడా ఉన్నది.ద్రవ్య బిల్లును లోక్‌సభ ఆమోదించిన తర్వాత, నిర్దిష్ట కాలవ్యవధిలో రాజ్యసభ ఆమోదించనప్పటికీ పార్లమెం టు ఆమోదం పొందినట్టు గుర్తిస్తారు. రాజ్యసభ సవరణలను లోక్‌సభ ఆమోదించకున్నా పార్లమెంట్ ఆమోదం పొందినట్టే పరిగణిస్తారు. రాజ్యసభలో ప్రతిపక్షాల మెజార్టీ ఉన్నందున కేంద్రం ఆధార్ బిల్లును ద్రవ్యబిల్లుగా ప్రవేశపెట్టి రాజ్యసభ సవరణలను లెక్క చేయకుండా లోక్‌సభ ద్వారా కథ నడిపింది. రాజ్యసభలో ప్రతిపక్షాలు లేవనెత్తిన అంశాలు ప్రజాస్వామ్య దృక్కోణంలో కొట్టిపారేయదగినవి కాదనే అభిప్రాయం ఉన్నది. సాంకేతిక పరిజ్ఞానం సర్వాంతర్యామి, సర్వశక్తిమంతమైన నేపథ్యంలో, జాతీయ భద్రత పేర, ఇతర అవసరాల పేరుతో, రాజ్యం నిఘా వ్యవస్థ నీడన పౌరులు ఇబ్బంది పడకూడదనే వాదన ప్రపంచవ్యాప్తంగా ఉన్నది.

# స్వచ్ఛ విజయనగరం సాధించడమే లక్ష్యం

## మున్సిపల్ కమిషనర్ టి.వేణుగోపాల్

విజయనగరం : పట్టణాన్ని స్వచ్ఛ విజయ నగరంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తు న్నామని మున్సిపల్ కమిషనర్ టి.వేణుగోపాల్ అన్నారు. గురువారం స్థానిక బాబామెట్ట కెజిబివి స్కూల్, స్థానిక శ్రీనివాసా జూనియర్ కళాశాల విద్యార్థులకు పారిశుద్ధ్యం మెరుగుదలపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో పారిశుద్ధ్యం మెరుగు దలకు ప్రతీ ఒక్కరూ సహ కరిం చాలన్నారు. పారిశుద్ధ్యం మెరుగుదలలో విజయనగరాన్ని దేశంలో టాప్-5లో ఉంచాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామన్నారు. దీనికి ప్రజలందరూ సహకరించాలన్నారు. ముఖ్యంగా విద్యార్థులు, యువత తమకు తోడ్పాటును అందించవలసిన ఆవశ్యకత ఉందన్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్ సర్వే-2019లో విజయనగరం పురపాలక సంఘం కూడా పాల్గొంటుందన్నారు. కావున పురప్రజ లందరూ తమ బాధ్యతగా పట్టణంలో పారిశుద్ధ్యం మెరుగుదలకు పురపాలక సంఘానికి సహకరించాలన్నారు. అలాగే స్వచ్ఛ సర్వేక్షణ్ సర్వేలో 5వేల మార్కులకు గాను సిటీజన్ ఫీడ్‌బ్యాక్‌కి 1250 మార్కులు కేటాయించడం జరిగిందన్నారు. ఇందులో 850 మార్కులు సిటీజన్ ఫీడ్‌బ్యాక్‌ను, 400 మార్కులు మనంస్వచ్ఛతా యాప్‌ని డౌన్‌లోడ్ చేయుటకు కేటాయించారన్నారు. కావునా విజయనగరం పురప్రజలందరూ స్వచ్ఛతాయాప్ ద్వారా, 1969 కాల్‌సెంటర్‌కు ఫోన్‌చేసి, కేంద్ర ప్రభుత్వంవారు ఫోన్‌చేసి అడిగినప్పుడు స్వచ్ఛ సర్వేక్షణ్ సర్వే -2019 పోర్టల్‌లో లాగిన్ అయి అమూల్యమైన ఫీడ్‌బ్యాక్‌ను ఇవ్వచ్చున్నారు. ప్రతీఒక్కరూ స్వచ్ఛతాయాప్‌ను డౌన్‌లోడు చేసుకొని ఫీడ్‌బ్యాక్‌ను అందించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే మన ఇల్లు, మన వీధి, మనకాలనీ, మనవార్డులను స్వచ్ఛమైన పరిసరాలుగా ప్రకటించుకుందామన్నారు. అందుకుగాను ప్రతీ ఇంటివద్ద తడి, పొడిచెత్తలను వేరుచేసి ఇచ్చే అలవాటు చేసుకోవాలన్నారు. అలాగే ప్లాస్టిక్ క్యారీ బ్యాగ్స్ వాడకాన్ని పూర్తిగా వ్యతిరేకిం చా లన్నారు. తడిచెత్తను మన ఇంటివద్దే ఎరువుగా మార్చే విధానాన్ని పాటించి, మన తడిచెత్త - మన కంపోస్టు - మన మొక్కలు అనే నినాధం ద్వారా ప్రతీ ఒక్కరూ పచ్చదనాన్ని పెంపొందించాలన్నారు. అలాగే కేంద్ర ప్రభుత్వం ప్రతినిధులు అడిగే ప్రశ్నలకు సరైన సమాధానం చెప్పి స్వచ్ఛ సర్వేక్షణ్ - 2019లో మన విజయనగరం అత్యుత్తమ ర్యాంకు సాధించే విధంగా అందరూ సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పార్టీకి జనసైనికులే నిజమైన కార్యకర్తలు

## పార్టీ జిల్లా కోఆర్డినేటర్ మేడా గురుదత్



రావులపాలెం : జనసేన కార్యకర్తలు సైనికుల్లా పని చేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పార్టీ జిల్లా కోఆర్డినేటర్ మేడా గురుదత్ పిలుపునిచ్చారు. బుధవారం శ్రీకృష్ణదేవరాయ కాపు కళ్యాణ మండపంలో జనసేన పార్టీ విస్తృత స్థాయి సమావేశం కొత్తపేట కోఆర్డినేటర్ బండారు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జన సైనికులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్లా కోఆర్డినేటర్ మేడా గురుదత్, డిప్యూటీ జిల్లా కోఆర్డినేటర్ రాజారావు, ఆదినారాయణ ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భముగా గురుదత్ మాట్లాడుతూ ఉభయ రాష్ట్రాల నాయకులు జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఇచ్చిన పిలుపు మేరకు రాష్ట్రాల్లో గ్రామ స్థాయిలో సమావేశాలు ఏర్పాటు చేసి పార్టీ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించాలని, రాబోయే ఎన్నికల్లో జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజక వర్గాల్లో పోటీ చేసి విజయఢంకా మ్రోగించాలని, దీనికోసం పార్టీ నాయకులు, సైనికులు అహర్నిశలు కృషిచేయాలన్నారు. అలాగే బండారు శ్రీనివాసరావు మాట్లాడుతూ నియోజక వర్గంలో జనసైనికుల కృషితో పార్టీ బలోపేతం అవుతుందని, రానున్న ఎన్నికల్లో కొత్తపేట నియోజక వర్గంలో జనసేన పార్టీ విజయఢంకా మ్రోగించాలని అన్నారు. ప్రతి కార్యకర్త పార్టీ చేపట్టబోయే అనేక సేవా కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్ళి పార్టీ అభివృద్ధికి కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సంగీత సాయి, శివాజి, కంకటాల పవన్ మణికంఠ, బండారు బాబి, కొల్లి డేవిడ్, మద్దాల నాని, యల్లమిల్లి శ్రీను, అరవ ప్రసాద్, గునిశెట్టి రాంబాబు, శరత్, పవన్, యండమూరి హరి, కె.రాజు, నల్లమిల్లి శ్రీను, గోపిశెట్టి రామచంద్రుడు, అశేష జనసైనికులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కుష్టురోగులకు, పేదవృద్ధులకు ఎన్.జె.ఎస్. సహాయం

అమలాపురం : పి. గన్నవరం మండలం పెదకందాలపాలెం నూతన యెరూషలేము కమ్యూనిటీ హాలులో న్యూ జెరూషలేం సొసైటీ వారి స్వచ్ఛంద సేవాకార్యక్రమంలో 50మంది కుష్టువ్యాధిగ్రస్థులకు మరియు 150 మంది వృద్ధులకు, పేదవారికి మనిషికి రూ.400 విలువగల వస్తువులు ఉచితంగా పంపిణీ చేస్తారు. (1 మనిషికి 4 కె.జీ.లు బియ్యం, దుప్పటి, తువాలు, టూత్ పేస్ట్, బ్రస్, టంగ్ క్లీనర్, సబ్బు, బిస్కట్ పేకెట్, ఫ్రూట్స్, రూ.100లు ఆర్థిక సహాయం) అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ అధినేత దానియేలు మాట్లాడుతూ తమ మనవరాలు అక్సా పుట్టిరోజు సందర్భంగా ఈ కార్యక్రమ ఏర్పాటు చేసినట్లు తెలియజేసారు. న్యూ జెరూషలేం స్వచ్ఛంద సేవ తరపున అనేక కార్యక్రమాలు నిర్వహించామని, గతంలో అంధులకు వస్త్రదానం, ఆర్థికసహాయం చేసినట్లు, ప్రతి శు క్రవారం 300మందికి అన్నదానం రోగులకు ఆర్థికసహాయం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమములో ముఖ్యఅతిథులుగా వైజాగ్ నుండి బ్రదర్. జె. శాంతమూర్తి , హైదరాబాద్ నుండి రెవ. డానియేలు ఈస్ట్ కోట్‌లతోపాటు 50 మంది కుష్టురోగులు 150 మంది పేద వ ృద్ధులు సంఘ వాలంటీర్స్, అతిధులు 300 మంది మరియు సంస్థ కార్యవర్గం వారు, ఎన్, ఆర్.జె. ప్రసాద్ , కార్యదర్శి యు. జాన్ బాబు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ అవసరాలు తీర్చేందుకు గ్రామదర్శి

కొయ్యూరు : ప్రభుత్వం, ప్రభుత్వ అధికారులు ప్రజల యొక్క అవసరాలు తీర్చడానికే ఈ గ్రామదర్శిని కార్యక్రమం నిర్వహిస్తున్నామని మండల ప్రత్యేకాధికారి పార్వతమ్మ, ఎంపిడిఒ ఎస్‌కె.రహమాన్ తెలిపారు. గురువారం మండలంలోని రొంగలి కొత్తూరు గ్రామ పంచాయతీలో గ్రామదర్శిని గ్రామ వికాసం కార్యక్రమం జరిగింది. ముందుగా గ్రామంలో పర్యటించిన అధికరులు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గర్భిణీలకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. అనంతరం ఇటీవల మావోయిస్టుల చేతిలో హత్యకాబడిన అరకు ఎమ్మెల్యే కిడారి సర్వేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే సివేరి సోమలకు నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేకాధికారి, ఈఒపిఆర్‌డి వరలక్ష్మి, తహశీల్దార్ నైటింగేల్, ఏటిడబ్ల్యూఒ శ్రీనివాసరావు, ఐసిడిఎస్, అంగన్వాడీ పాల్గొన్నారు.

## కవి సమయం

### కోరికలు

ఆలోచనల నుండి కోరికలు ఉద్భవం
ప్రగతి సాధన పతనం అనుభవం
ఆలోచనల వలనే సాధ్యం
కోరికల వలన కర్మాచరణ
వివిధ పరిణామాల సంభవం
కోరికలకు అంతం ఎక్కడ?
సముద్రంలో అలల వలే
కోరికల నిరంతర ప్రవాహం
మానసిక చింతన, ఆందోళన
అలుపెరుగని జీవిత పోరాటం
కోరికలను జయించుట కంటే
నియంత్రణే ఉత్తమం
నిత్యజీవిత పోషణార్థం
అవసరమైన వాటికోసం ప్రయత్నం
మనస్సు పగ్గాలతో కోరికల
గుర్రాలకు కళ్లెం వేస్తూ
సంతృప్తితో నిండైన జీవితం
అత్యుత్తమం, సదా ఆచరణీయం

...కవితా రచన
సి.ప్రతాప్
సెల్ నెం: 90636 22665

# పంచాంగం

మాసం : భాద్రపద; తిథి : తదియ ఉ.8.09; భరణి రా.2.49; మ.వ.12.25ల 2.01.

శుక్రవారం 28-09-2018

**మేషం** : సమయానికి నిద్ర, భోజనం ఉండదు. ఉద్యో గులకు పై అధికారుల ఒత్తిడి కలుగుతుంది. అవసరాలకు అనుకున్న సమయానికి ధనం చేతికి అందుతుంది. రాజకీయ నాయకులకు అనుకూలం. నూతన వ్యాపారములు చేయువారికి అనుకూలించును. ఆరోగ్యం బాగుంటుంది. పాత సన్నిహితులను కలుసుకుంటారు. **వృషభం** : దూర ప్రయాణములు చేస్తారు. దర్ఘీరోగులు మాత్రం జాగ్రత్త అవసరం. పెద్దల సహకారం కలుగును. శరీర ఒత్తిడి అలసట ఎక్కువగా ఉంటుంది. నిరుద్యోగులకు ఉపశమనం కలుగుతుంది. పెద్దల సహకారం కలుగును. **మిధునం** : దూరపు బంధువులతో ఇష్టాగోష్ఠి చేస్తారు. నూతన సినీ రంగంలో ప్రవేశించు వారికి గుర్తింపు కలుగుతుంది. విందు, వినోద కార్యక్రమాల్లో పాల్గొం టారు. ఆరోగ్యం బాగుండును. **కర్కాటకం** : వృత్తి వ్యాపారాలు చేయువారు ముఖ్యమైన నిర్ణ యాలు తీసుకుంటారు. ఆధ్యాత్మిక, దైవ, సేవా కార్యక్రమాలపట్ల ఆసక్తి పెరుగుతుంది. మీ బాధ్యతలు ఇతరులకు అప్పగించవద్దు. ఎంత సంపాధించినా ధనం నిలబెట్ట లేకపోతారు. మీ ప్రత్యర్థుల విషయంలో అప్రమత్తంగా మెలగండి. సహో ద్యోగులు మనసు తెలిసి వ్యవహరిస్తారు. **సింహం** : ఆర్థిక విషయాలలో ప్రోత్సా హకరంగా వుంటుంది. కష్టమైన పనులన్నింటిని దిగ్విజయంగా పూర్తిచేస్తారు. ఉద్యోగస్తులు ఒత్తిళ్ళు, ప్రలోభాలకు దూరంగా ఉండటం మంచిది. కుటుంబీకులు మీ అభిప్రాయా లతో ఏకీభవిస్తారు. కొబ్బరి, పండ్ల, పూల, కూరగాయలు, చిరు వ్యాపారులకు పురోభివృద్ధి. **కన్య** : బంధుమిత్రులను కలుసుకుంటారు. కొత్త పరిచయాలు ఏర్పడ తాయి. మీ మనస్సుకు ఆనందం కల్గించే పరిణామాలు చోటు చేసుకుంటాయి. ఆర్థికంగా లాభం. ప్రియతముల వైఖరిలో మార్పు, ఆనందం కలుగు తుంది. **తుల** : బంధువుల ఆకస్మిక రాక మీకు ఎంతో ఆశ్చర్యానికి గురి చేస్తుంది. ఏదన్న అమ్మకానికి చేయు ప్రయత్నాలలో సఫలీకృతులు కాగలరు. నిరుద్యో గులకు సదవకాశాలు లభించినప్పటికిని వాటిని సద్వినియోగం చేసుకొలేకపోతారు. ఓర్పు పట్టుదలతో శ్రమించి అనుకున్నది సాధిస్తారు. పొదుపు ఆవశ్యకతను గుర్తిస్తారు. **వృశ్చికం** : రిటైల్, రియల్ ఎస్టేట్ రంగాల వారు కీలక నిర్ణయాలు తీసుకుంటారు. కుటుంబ సభ్యులతో ఉల్లాసంగా గడుపుతారు. మీరు మార్పు కోసం ఆరాటపడతారు. కొత్త ఆలోచనలు మీ మదిలో మెదులుతుంటాయి. **ధనుస్సు** : బ్యాంకు వ్యవహా రాలలో అపరిచిత వ్యక్తులపట్ల అవసరం. పెద్దల ఆరోగ్యము గురించి ఆందోళన చెందుతారు. గృహమునకు కావలసిన వస్తువులను కొనుగోలు చేస్తారు. ప్రైవేటు సంస్థలలోని వారికి పనిభారం అధికమవుతుంది. **మకరం** : వృత్తి వ్యాపారాలకు సంబంధించి ముఖ్య మైన నిర్ణయాలు తీసు కుంటారు. ప్రముఖ వ్యక్తులను కలుసు కుంటారు. మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. కోర్టు వ్యవహారాల్లో ప్లీడర్ల ధోరణి ఆందోళన కలిగి స్తుంది. మిత్రులను కలుసుకుంటారు. సోదరీ, సోదరులతో ఏకీభవిం చలేరు. ఉద్యోగస్తులు అధికారులతో సంభాషించునప్పుడు మెళుకువ అవసరం. **కుంభం** : బ్యాంకుల ఆర్థిక సంస్థలతో వాయిదా పడతాయి. స్త్రీలు టి.వి.ఛానెళ్ళ కార్యక్రమాల్లో రాణిస్తారు. విద్యార్థుల్లో మనోధైర్యం, ఏకాగ్రత నెలకొంటాయి. దూర ప్రయాణాలు, పుణ్యక్షేత్రాల సందర్శ నలకు పథకాలు రూపొందిస్తారు. మీ అలవాట్లు, బలహీనతలు గోప్యంగా ఉంచటం క్షేమదాయకం. ఖర్చులు పెరిగే ఆస్కారం ఉంది. **మీనం** : వృత్తి పరమైన సమా వేశాలకు అను కూలం. లక్ష్యసాధనకు మీరు చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. న్యాయ, బోధన కళారంగాలవారికి శ్రమకు తగిన ప్రతిఫలం లభిస్తుంది. దీక్షా, పట్టుదలతో అనుకున్న లక్ష్యం సాధిస్తారు. వ్యాపారాల్లో భాగస్వామి సహాయ సహకారం లభిస్తుంది. మీ కళత్ర మొండివైఖరి మీకు చికాకు కలిగిస్తుంది. రుణయత్నాల్లో స్వల్ప ఆటంకాలు ఎదుర్కుంటారు.

# రూ.260 కోట్లతో విశాఖ-భీమిలి బీచ్ అభివృద్ధి



**"టూరిజం అండ్ డిజిటల్ ట్రాన్స్‌ఫార్మేషన్" థీంతో పర్యాటక దినోత్సవం**
**- అడ్వెంచర్ స్పోర్ట్స్‌కు ప్రోత్సాహకం - పర్యాటకరంగం అభివృద్ధికి విశాఖ కీలకం**
**- రూరల్ టూరిజం, ట్రైబల్ టూరిజంకు దోహదం - బీచ్ డెవలప్‌మెంట్ అథారిటీ ఏర్పాటుకు శ్రీకారం**
**- బీచ్ టూరిజం, బుద్దిస్ట్ సర్క్యూట్ అభివృద్ధి -స్మార్ట్‌సిటీ, సిటీ ఆప్ డెస్టినీగా విశాఖనగరం**
**- రాష్ట్రమానవవనరులశాఖమాత్యులు గంటా శ్రీనివాసరావు**

విశాఖపట్నం, :- విశాఖ బీచ్‌లో భీమిలి బీచ్‌లను రూ.260 కోట్లతో అభివృద్ధి చేయడానికి ప్రతిపాదించినట్లు రాష్ట్రమా నవవనరులశాఖమాత్యులు గంటా శ్రీనివాసరావు పేర్కొన్నారు. ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా ఆర్.కె.బీచ్‌లో గురువారం బీచ్ వాక్‌ను ప్రారంభించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏ ఏడాదికి ఆ ఏడాది పర్యాటకుల సంఖ్య విశాఖకు పెరుగుతోందని అభిప్రాయపడ్డారు.

ప్రతి సంవత్సరం ఏదో ఒక థీంతో ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారని ఈ సంవత్సరం టూరిజం అండ్ డిజిటల్ ట్రాన్స్‌ఫార్మాషన్ థీంతో కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. నగరంలో అడ్వెంచర్ స్పోర్ట్స్ ప్రోత్సహించనున్నట్లు పేర్కొన్నారు. పర్యాటక రంగ అభివృద్ధికి విశాఖనగరం కీలకమైనదిగా భావించారు. విశాఖపట్నం రూరల్ టూరిజం, ట్రైబల్ టూరిజం, బుద్దిస్ట్ సర్క్యూట్, బీచ్ టూరిజంల అభివృద్ధికి అనువైనదిగా వెల్లడించారు. స్మార్ట్‌సిటీ -సిటీ ఆప్ డెస్టినీగా విశాఖ అంతర్జాతీయ ఖ్యాతి నార్జించినట్లు వివరించారు.

కార్యక్రమానికి జిల్లాకలెక్టర్ ప్రవీణ్‌కుమార్, వి.యం.ఆర్ డి.ఏ కమిషనర్ బసంత్‌కుమార్, జివియంసి కమిషనర్ హరినారాయణన్, టూరిజం ఆర్.డి రాధాక్రిష్ణమూర్తి, జిల్లా పరిషత్ సి.ఇ.ఓ డి.వి.రమణమూర్తి, సి.యం.ఓ.హెచ్ డా.హేమంత్, జిల్లా పర్యటక అధికారిణి పూర్ణిమాదేవి, వివిధ సంస్థల ప్రతినిధులు, హొటల్స్ యజమానులు, టూర్ ఆపరేటర్స్ తదితరులు హాజరైనారు.

సాయంత్రం 5.30 గంటలకు ఆర్.కె.బీచ్‌లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారని తెలిపారు.

గురువారం పర్యాటక దినం సందర్భంగా అన్ని పర్యాటక ప్రదేశాలలో ఉచిత ప్రవేశం కల్పించినట్లు మంత్రి వెల్లడించారు.

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
Minimum 7 days
విజయభాను క్లాసిఫైడ్స్
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

## మోసపూరితమైన హామీలనిచ్చి గద్దెనెక్కిన తెదేపా ప్రభుత్వం పై ప్రజలు తిరగబడాలి



గాజువాక: మోసపూరితమైన హామీలినిచ్చి గద్దెనెక్కిన తెదేపా ప్రభుత్వం పై రాష్ట్ర ప్రజలు నిలదీయాలని గాజువాక వైకాపా సమన్వయకర్త తిప్పలనాగిరెడ్డి పిలుపునిచ్చారు. గురువారం రాష్ట్ర ప్రతిపక్షనేత, వైకాపా అధ్యక్షులు వైయస్‌జగన్ చేపట్టిన ప్రజా సంకల్పయాత్ర 3000వేల కి.మీ దాటిన సందర్భంగా వైకాపా శ్రేణుల ఆధ్వర్యంలో శ్రీనగర్ చర్చి నుంచి జగ్గుజం. సుందరయ్యకాలనీ మీదుగా టింపనీ స్కూల్ వరకూ సంఘీభావ యాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా నాగిరెడ్డి మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం అక్రమాలు, దౌర్జన్యాలు, దోపిడీలకు పాల్పడుతుందని రానున్నకాలంలో మూల్యం చెల్లించకతప్పదని ధ్వజమెత్తారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి విదేశాలలో పర్యటించడంతప్ప ప్రజలకు చేసిందేమిలేదని విమర్శించారు. రానున్న ఎన్నికలలో ప్రజలు వైకాపాకు మద్దతు పలకాలని, వైయస్ జగన్‌ను ముఖ్యమంత్రి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకుల రాజాన రామారావు, రెడ్డిజగన్నాధం, వెంపాడ అప్పారావు, కటికలకల్పన, ఈగలపాటి యువశ్రీ, పూర్ణశర్మ, యన్.ఆనంద్, ఓలేటినూకరాజు, పల్లాపెంటారావు, సందీప్, యన్ అలెగ్జాండర్, యన్.దర్శన్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### ఇగ్నో అధ్యయన కేంద్రంలో
## హిందీ పక్షోత్సవాలు

**- డా. ఎల్. బుల్లయ్య కళాశాలలో హిందీ దినోత్సవాలు**
**- నిత్య జీవితంలో హిందీ అవసరం,**
**ప్రాముఖ్యత పై వివిధ కార్యక్రమాలు ముఖ్య అతిథిగా ఇగ్నో సహాయ ప్రాంతీయ సంచాలకులు, డా.జి. ధర్మారావు**




విశాఖపట్నం : ఇందిరా గాంధీ జాతీయ సార్వత్రిక విశ్వ విద్యాలయం (ఇగ్నో) హిందీ దినోత్సవం సందర్భంగా 14 సెప్టెంబర్ 2018నుండి 28 సెప్టెంబర్ 2018 వరకు హిందీ పక్షోత్సవాలను నిర్వహిస్తోంది. ఆ సందర్భాన్ని పురస్కరించుకొని స్థానిక డా.ఎల్ బుల్లయ్య కళాశాలలోని ఇగ్నో అధ్యయన కేంద్రంలో నిత్య జీవితంలో హిందీ అవసరం, ప్రాముఖ్యత అనేఅంశంపై గురువారం చర్చా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించినఇగ్నో సహాయ ప్రాంతీయ సంచాలకులు, డా.జి. ధర్మారావు మాట్లాడుతూ భారత దేశంలో హిందీ దినోత్సవం జరపడానికి దారి తీసిన పరిస్థితుల్ని వివరిస్తూ ఉద్యో గులు, విద్యార్థులతో పాటు అందరికీ హిందీ నేర్చుకోవాల్సినఅవసరం ఉందనీ ఉద్యోగాలలోనూ, ఉన్నత విద్యావకాశాలలోనూ హిందీ అవసరం ఉంటుందని, భారత దేశంలోఅత్యధికులు మాట్లాడే భాషగా, కేంద్ర అధికార కార్యకలాపాలు నిర్వహించే అధికార భాషగా హిందీకి సముచిత స్థానంఉందని అన్నారు. కళాశాల హిందీ అధ్యాపకురాలు లక్ష్మీ శారద ఆధ్వర్యంలో విద్యార్థులు హిందీ భాషప్రాశస్త్యాన్ని వివరిస్తూ అనేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

ఇంగ్లీషుతో పాటు హిందీకికూడా సమాన ప్రాధాన్యతనిచ్చి నిత్యజీవితంలో హిందీని విరివిగా ఉపయోగిం చడం ద్వారా ఆ భాషని గౌరవించుకోవచ్చని పాటలు పాడి, హిందీ కవితలు చదివి విద్యార్థులు ప్రదర్శించారు. ఇవే కాకుండా హిందీ భాషకు విశిష్ట సేవలందించిన కవులు, సాహిత్యవేత్తలు, నాయకుల చిత్రపటాలతో, కవితా రచనలతో ఒక ప్రదర్శనని కూడా నిర్వహిం చారు. ఈ ఉత్సవాలలో బుల్లయ్యకళాశాల ఇగ్నో అధ్యయన కేంద్ర సమన్వయకర్త, డా. శ్రీకాంత్, సహాయ సమన్వయకర్తలు, సురేశ్,రామలింగేశ్వరరావు, ఇగ్నో ప్రాంతీయ కేంద్ర ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వ్యవసాయదారులకు అండగా భారత వాతావరణశాఖ

### గీతంలో ఐఎమ్‌డి డైరక్టర్ జనరల్ డాక్టర్ ఎస్‌జె.రమేష్



విశాఖపట్నం : వరదముంపు ఉండే ప్రాంతాలను గుర్తించడంతో పాటు నీటిపారుదల రంగానికి ముఖ్యంగా వ్యవసాయదారులకు వర్షపాతంపై ఎప్పటికప్పుడూ సూచనలు, సలహాలు అందిం చడానికి, అండగా నిలవడానికి భారత వాతావరణశాఖ ప్రణాళికా యుతంగా ముందుకు సాగుతోందని ఆ శాఖ డైరెక్టర్ జనరల్ డా.కె.జె.రమేష్ తెలియజేశారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వేదికగా గురువారం జరిగిన కోస్టల్ హాజార్డ్ అండ్ రిస్క్ ఎస్సెస్ మెంట్ నిపుణుల కమిటీ సమావేశానికి ఆయన కమిటీ ఛైర్మన్ హోదాలో హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్రలలోని ఎంపిక చేసిన 10 జి ల్లాలలో వ్యవసాయదారులకు సహాయకారిగా నిలిచే విధానాన్ని పరీక్షించి చూస్తున్నామన్నారు. వరద ముప్పుపై ముందుగా హెచ్చరించడానికి దేశంలోని 20 నదీ పరివాహక ప్రాంతాలపై దృష్టి సారించామని తెలిపారు.

ఈ ఏడాది కొత్తగా కేరళలో సహిత వాతావరణ కేంద్రాన్ని ప్రారంభిస్తున్నట్లు ఆలయ వెల్లడించారు. కాగా భారతశాస్త్ర సాంకేతిక విభాగం శాస్త్రవేత్త ఎన్ఆర్‌డిఎమ్ఎస్ డైరెక్టర్ డా.భూప్ సింగ్ సహా పలువురు నిపుణులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. గీతం వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ ఎం.ఎస్.ప్రసాదరావు, కె.శివరామకృష్ణ, ఎం.పోతరాజు, సిహెచ్.రామ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జగన్ యాత్రకు జాతరలా రండి: అవనాపు విక్రమ్



విలేఖరులతో మాట్లాడుతున్న అవనాపు విక్రమ్

విజయనగరం: విజయనగరం నియో జకవర్గంలో ప్రారంభమయ్యే వై.యస్. జగన్‌మోహన్‌రెడ్డి నిర్వహిస్తున్న ప్రజా సంకల్ప యాత్ర వియవంతం చేయాలని విజయనగరం నియోజక వర్గం వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీ నాయ కులు అవనాపు విక్రమ్ నియోజక వర్గం విజ్ఞప్తి చేశారు. గురువారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమా వేశంలో మాట్లా డారు. వచ్చేనెల ఒకటిన పట్టణ సరిహద్దు లోని వైజంక్షన్ నుండి జగన్ పాదయాత్ర ప్రారం భమై ఎత్తుబ్రిడ్జి రైల్వేస్టేషన్‌ల మీదుగా నాయుడు ఫంక్షన్‌హాలుకు చేరుకుంటుందని అచ్చట జగన్ మోహన్‌రెడ్డి విశ్రమించి సాయం త్రం తిరిగి పాద యాత్ర ప్రారంభించి స్టేట్ బ్యాంకు, మెయిన్ రోడ్డు, కన్యకా పరమేశ్వరి ఆలయంలు మీదుగా పైడితల్లి అమ్మవారి గుడి వద్దకు చేరుకొని అచ్చట ఏర్పాటు చేసిన బహిరంగసభలో ఆయన ప్రసం గిస్తారని పాదయాత్ర షెడ్యూలును విక్రమ్ తెలిపారు. ప్రపంచంలోనే ఏ రాజ కీయ నాయకుడు నిర్వహించని సుదీర్ఘ పాదయాత్ర జగన్‌మోహన్‌రెడ్డి నిర్వహిం చారని అన్నారు. రాష్ట్రంలోని 116 నియో జకవర్గాలు, 108 ఆత్మీయ సమా వేశాలు, 7 మున్సిపల్ కార్పోరేషన్లు, మ్యున్సి పాల్టీలు, వందలాది గ్రామాలలో పాదయాత్ర నిర్వహించి పేదల కష్టాలు తెలుసుకున్నారని అవనాపు విక్రమ్ కొనియాడారు. సంక్షేమ ముఖ్యమంత్రిగా కీర్తి గడించిన దివంగత డా॥వై.యస్. తన యులు వై.యస్.జగన్మోహన్‌రెడ్డిని మనం ముఖ్యమంత్రిగా చేసి మరలా సంక్షేమ పాలనను తెచ్చుకుందామని అవనాపు విక్రమ్ పేర్కొన్నారు. పార్టీ సీనియరు నాయకులు కాళ్ల గౌరీశంకర్ మాట్లా డుతూ, వైయస్.జగన్ నిర్వ హిస్తున్న ప్రజాసంకల్ప పాదయాత్ర ప్రభంజనం సృష్టిస్తుం దన్నారు. తన 34 ఏండ్ల రాజ కీయ చరిత్రలో ఇటువంటి పాదయాత్రను చూడలేదన్నారు. 2019 ఎన్నికలలో వై.యస్.జగన్ మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావడం తథ్యమని గౌరీశంకర్ జోస్యం చెప్పారు. అనంతరం అవనాపు సోదరులు ఏర్పాటుచేసిన ప్రచార రథాలు అవనాపు విక్రమ్, కాళ్ల గౌరీశంకర్‌లు జెండా ఊపి ప్రారంబించారు. సమావేశంలో మ్యున్సిపల్ కౌన్సిలర్లు గాడు అప్పారావు, శ్రీమతి పిలకాదేవి, శ్రీమతి గంటా చినతల్లి, మాజీ కౌన్సిలర్లు పిన్నింటి చంద్రమౌళి, శ్రీమతి మంచాల శివాని, శ్రీమతి పొట్నూరు పద్మ, శ్రీమతి యర్రంశెట్టి సునీత, శ్రీమతి దుక్కలక్ష్మి,పొట్నూరు వెంకటి, పార్టీ నాయకులు చందక రమణ,ముళ్ళు త్రినాధ్, పిలకాశ్రీను, పిల్లా రామకృష్ణ, పతివాడ సత్యనారాయణ, ప్రసాదు ప్రభు, సుంకర నారాయణరావు, బాలియోగి, బలగం సత్తిబాబు,చంటి, పృద్వి,కోట్ల పైడిరాజు, వెంకట్, నడుపూరు వెంకట రమణ, దత్తి సోము నాయుడు,వంకర గురుమూర్తి, లెంక అప్పలరాజు, శ్రీమతి కలపర్తి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్యం కరువాయే... దోమల బెడద ఎక్కువాయే

**- గోపాలనగర్, సాయినగర్‌వాసులు బెంబేలు**
**- పట్టించుకోని పంచాయితీ అధికారులు**




సబ్బవరం: చెత్త ఎప్పటికప్పుడు తొలగించక పోవడంతో ఈ ప్రాంతాలవాసులు దోమల బెడదతో బెంబేలు ఎత్తిపోతున్నారు. దోమలు విపరీతంగా ఇళ్లలకు ప్రవేశిస్తు న్నాయని, డ్రైనేజీలు లేక దోమలు ఇంకా ఎక్కువైపోత ున్నాయని ఈ ప్రాంతాల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఈ దోమల వలన మలేరియా, డెంగ్యూ వ్యాధులు ప్రబలుతున్నాయని ఇక్కడి ప్రజలు ఆరోపిస్తున్నారు. ఎన్నిసార్లు అధికారు లకు విన్నవించుకున్నా ఇదిగో తొలగిస్తాం, అదిగో తొలగిస్తామని అధికారులకు అంటున్నారే తప్ప తొలగించడంలేదని వారు అంటున్నారు. ఇప్పటికే కొంతమందికి వ్యాధులతో ప్రైవేట్ హాస్పటల్‌లో చేరి తగిన చికిత్స చేయించుకుని భారీ మూల్యం చెల్లించుకుంటున్నామని వారు వాపోతున్నారు. చర్చిప్రాంతం, జూనియర్ కాలేజి, డిగ్రీ కాలేజి ప్రాంతాలలో చెత్తను తొలగించడంలేదని, దోమల బెడద ఎక్కువైందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. దోమలపై దండయాత్ర చేస్తున్నామని, హంగు, ఆర్భాటాలు చేస్తున్నారే తప్పా నిజంగా ఏమి చేయడం లేదని వారు అంటున్నారు. స్ప్రే చేస్తాం, నిల్వ ఉండే ప్రాంతాలలో నీటి నిల్వలను తొలగిపాంతమరి అంటున్నారే తప్పా ఏమి చేయడంలేదని ఇక్కడి ప్రజలు అంటున్నారు. ఇక్కడి ప్రజలు సాయంకాలం అయితే విపరీతమైన దోమలు వస్తున్నాయని, వీటిని పారద్రోలే బాధ్యత పంచాయితీ అధికారులు చేపట్టాలని వారు కోరుకుంటున్నారు.

## ముద్దాయిలు మౌనం వహిస్తే మంచిది : వైకాపా నాయకుల హితవు



విజయనగరం:విశాఖ భూకుంభకోణంలో ఏర్పాటైన సిట్ నివేదికలో 3వ ముద్దాయిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి వైకాపా నేతలు జగన్‌మోహన్‌రెడ్డి , బొత్స సత్యనారాయణలపై అవినీతి ఆరోపణలు చేయటం గులివిందగింజ సామెతను గుర్తుకు తెస్తుందని ఎస్.కోట నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త కడుబండి శ్రీనివాసరావు, నియోజకవర్గం నాయకులు రొంగలి జగన్నాధం, నెక్కల నాయుడుబాబు, ఇందుకూరి రఘు రాజులు ధ్వజమెత్తారు. గురువారం స్థానిక సత్యాకార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమా వేశంలో వారు మాట్లాడారు. అవినీతిలో నిండా మునిగిపోయిన లలిత కుమారి బహిరంగ చర్చకు సిద్దమేనా అని వారు ప్రశ్నించారు. ఎమ్మెల్యేగా నీరు-చెట్టు పథకం నిధులు, పొరుగు సేవల ఉద్యోగాల అమ్మకాలు, సంక్షేమ పథకాలలో పెర్సెంటేజీలు, భూకుంభకోణాలలో మద్యం షాపుల నుండి వసూళు లలితకుమారి చేసిన ఘనకార్యాలుగా ప్రజలు చెప్పుకుంటున్నారని వారన్నారు. తనది సుదీర్ఘరాజకీయ చరిత్రకలిగిన కుటుంభమని ఆమె చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. నియోజకవర్గం ప్రజలకు ఆకుటుంభ చరిత్ర ఏమిటో బాగా తెలుసు అన్నారు. ఎమ్మెల్యే స్థాయిలో ఉన్న లళిత కుమారి 5వేల రూపాయలకు కూడా అవినీతికి పాల్పడుతుందన్నారు.కొత్తవలస మండలంలో పేదలకు మంజూరు చేసిన గృహాల లబ్ధిదారులనుండి గృహానికి 25వేలు, బాత్‌రూంలకు 10వేలు వంతున వసూళ్లు చేసిన చరిత్ర ఎమ్మెల్యే లళితకుమారిది అన్నారు.పోలీసులు, ఉద్యోగులు బదిలీలలో కూడా ఆమె లంచాలు పుచ్చుకున్నారని వారు ఆరోపించారు. గతంలో వారి ఆస్థి ఎంత ? ఇప్పుడు ఎంత ? అని ప్రశ్నిస్తూ మీరా అవినీతి కోసం మాట్లాడేది అని వైకాపా నేతలు నిలదీశారు. జిల్లాలో అవినీతిలో లళితకుమారిది నెం1 స్థానం అని చెప్పుకుంటున్నారన్నారు. 2009,2014 ఎన్నికల్లో ప్రస్తుత వైకాపాలో ఉన్న మేము ఆనాడు వేరుపడి పోటీ చేసినందున ఆమె గెలిచిందితప్ప మాకన్నా ఎక్కువ ఓట్లు ఆమెకు రాలేదని గణాంక వివరాలతో వారు తెలియజేశారు.బొత్స సత్యనారాయణ కాంగ్రెస్ పాలనలో 10ఏళ్లు మంత్రిగా ఉన్నప్పుడు ఎమ్మెల్యే లళితకుమారి అతని ద్వారా ఎన్ని పనులు చేయించుకున్నారో ఆమె గుర్తుకు తెచ్చుకుంటె మంచిదన్నారు. తీవ్రమైన అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న లలిత కుమారికి పార్టీ టిక్కెట్టు రాదని, ఒకవేళ వచ్చినా, ఓటమి ఖాయమనిఅన్నారు..ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నుండి ఎమ్మెల్యేలు దేశం నాయకులు సహా అవినీతిపై మాట్లాడే అర్హత వారికి లేదని వైకాపా నేతలు స్పష్టం చేశారు. 2ఎకరాలు ఆస్థికలిగిన చంద్రబాబునాయుడుకు 4లక్షలకోట్ల ఆస్థులు ఎలావచ్చాయని వారు నిలదీశారు.2019 ఎన్నికల్లో చంద్రబాబునాయుడు జైలుకు వెళ్లడం ఖాయమని వైకాపానేతలు జోష్యం చెప్పారు.

వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన ప్రజా సంకల్పయాత్రకు వస్తున్న జనప్రభంజనాన్ని చూసి దేశం నాయకుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నా యన్నారు.చంద్రబాబునాయుడు పాలనలో అవినీతి , ఆపార్టీనాయకుల దోపిడీ విధానాలను తీవ్రంగా వ్యతిరేకిస్తూ వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా చేయాలని ప్రజలు జగన్‌కు నీరాజనాలందిస్తున్నారన్నారు.

## దోమలు నివారణకు ప్రత్యేక చర్యలు



పరవాడ : దోమలుమరియు లార్వా నివారణకు మందులు పిచకారి చేసే స్ప్రేయింగ్ ,ఫాగింగ్ పంపులను పంపిణీ కార్యక్రమం ను గురువారం పరవాడ గ్రామం లో స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యనారయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాల పరిశభ్రతతోనే దోమల నివారణ సాద్య మన్నారు.ఈ కార్యక్రమం లో పరవాడ ఎంపిపి మాసవరపు అప్పలనాయుడు,పరవాడ జడ్పీటీసీ పైల జగన్నాధరావు,పరవాడ తహశీల్దార్ కెవివి వెంకటశివ,ఎమ్ డిఓ కరుణ కుమారి ,ఈవార్డు హేమసుందర్ రావు,పరవాడ మండల వైద్యాదికారిణి డాక్టర్ ప్రమీల,మండలం టిడిపి అద్యాక్షులు బొండా సన్ని దేముడు, వెన్నెలపాలెం ఎంపిటిసి పైలసన్యాసిరావు,రెడ్డి శ్రీనువాసరావు,పైల రామచంద్రరావు,బొండాతాతారావు,వియ్యపుచిన్న తదితరులు పాల్గొన్నారు.

### అనంతగిరి గ్రామంలో
## గ్రామదర్శిని కార్యక్రమం



మండల కేంద్రంలోని అనంతగిరి గ్రామంలో గురువారం అనంతగిరి ఎమ్పిడీఓ ఆద్వర్యంలో గ్రామ దర్శిని జరిగినది. సమావేశం ప్రారంభానికి ముందుగా అరకు లోయ శాసన సభ్యులు కిడారి సర్వేశ్వరరావు మాజీ శాసనసభ్యుడు సీవేరి సోమ మృతికి ఘణనివాళిఅర్పించారు అనంతరము మండల ప్రజాపరిత్ష త్ అద్యక్షురాలు గుజ్జెలపైడితల్లి మాట్లాడుతూ అరకులోయ నియోజకవర్గ పరిధిలో తెలుగుదేశం పార్టీ అభివృద్ధి నకు ఎక్కువగా కృషి చేసారని కొని యాడారు ఏజన్సీ ప్రాంతంలో ని త్రాగు నీరు రహధారులు సంక్షేమ పథకాలు అమలు కావడంలో ఎక్కువగా పాత్ర పోషించారని ఇటువంటి నాయకులు మనకు లేకపోవడం బాధాకరమని ఆమె దిగ్భ్రాంతికి లోనయ్యారు అలాగే ప్రభుత్వం గ్రామదర్శిని ద్వారా ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేధా అని తెలుసుకోవడానికి ఈకార్యక్రమము ను గిరిజనులు సద్వినియోగపరచు కోవాలని అర్హులైన ప్రతి యొక్క గిరిజనుడు సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు ఈకార్యక్రమము లో జిల్లా పరిషత్ ఉపాద్యక్షుడు కొట్యాడ అప్పారావు స్టేట్ ఫైనాన్స్ డైరెక్టర్ బూరిజలక్ష్మి మండల ఇంజనీరింగ్ అధికారి మాణిక్యం మండల ఎడ్యుకేషన్ అధికారి యల్ బి వెంకటరావు అంగన్వాడీ సీడీపీఓ శారధ యస్ ఎమ ఐ ఏఈఈ రామ్ ల క్ష్మన్ అనంతగిరి వైద్యురాలు వెలుగు ఏపీమ్ సురేష్ ఏపీఓ వెంకటరమణ జన్ని అప్పారావు మండల తెలుగుదేశం పార్టీ అద్యక్షులు అంటిపర్తిబుజ్జిబాబు కార్యదర్శి ఆనంద్ మొసియా జోగులు మండల బీసీ అద్యక్షులు వీరమల్ల శివశంకర్రావు పాల్గొన్నారు.

## దేవరాపల్లిలో 200 కేజీల గంజాయి పట్టివేత

**- ఇద్దరు అరెస్టు - కారు, స్కూటీ స్వాధీనం**



దేవరాపల్లి : మండల కేంద్రం సమీపంలో గురువారం స్థానిక పోలీసులకు 200 కేజీల గంజాయి పట్టుబడింది .ఈ కేసులో ఇద్దరు ను అరెస్ట్ చేయగా ఒక టాటా సఫారీ కారు ,ఒక స్క్యూటి ,రెండు సెల్ ఫోనులు పోలీసులు స్వాదీనం చేసుకున్నారు .దీనికి సంబంధించిన వివరాలిలా ఉన్నాయి .స్థానిక హెచ్ సి రాజాం నాయుడు తమ సిబ్బందితో మండల కేంద్రానికి సమీపంలో శ్రీరాం పురం వై జంక్షన్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా అనంతగిరి మండలం జనబాడు గ్రామం నుంచి గంజాయి తరలిస్తున్న కారు, స్క్యూటి నలుగురు వేక్తులు పోలీసులను గమనించి వెనక్కి మళ్ళి వెళ్లిపోతుండగా పోలీ సులు వెంబడించి పట్టు కున్నారు.

వీరికి ఇద్దరు వ్యక్తులతో పాటు భారీ గంజాయి పట్టు బడింది. మరో ఇద్దరు పరారె య్యారు.

అందులో తెలం గాణకు చెందిన శైలందర్ సింగ్ (32 ) హరియాణా కు చెందిన ముకేష్ కటారియా (23 )లను అరెస్ట్ చేసి చోడవరం కోర్టుకు తరలించి, వారి నుంచి టాటా సఫారి కారు ,స్క్యూటి ,రెండు సెల్ ఫోనులను స్వాధీనం చేసు కున్నామని ఎస్ఐపి. నరసింహమూర్తి తెలిపారు. పరారైన మరో ఇద్దరును త్వరలో పట్టుకుంటామని ఎస్ ఐ తెలిపారు .

**DMK ITI (p)**
TRADES: Electrician & Fitter Scholorship for Eligible Candidates
Note: అతి తక్కువ ఫీజులకు సీటు ఇవ్వబడును
Sabbavaram, Visakhapatnam (Dt.) 531035
Contract: 83090 08289

**APOSS** (ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఓపెన్ స్కూల్)
Direct: SSC & Inter ( Any group ) One Sitting pass Guarantee, DMK Junior College, Sabbavaram, Visakhapatnam (Dt). 531035
Contact: 9441426955, 7396221464

**SREE KUSUMA HARANATH COLLEGE OF EDUCTION (D.ED.,)**
2017-19 Batch సీట్లు అతి తక్కువ ఫీజులకు ( 1 సం. కలిసొచ్చును )
2017-19 Batch సీట్లు కూడా అతి తక్కువ ఫీజులకు ఇవ్వబడును.
Sabbavaram, Visakhapatnam (Dt). 531035
Contact: 9441426955, 7396221464

## నాలుగేళ్లు తెదేపాలో లబ్ధిపొంది - పార్టీ మారగానే తిడుతున్నారు

- పట్టిసీమ కట్టడం తప్పా? పోలవరం కడుతుంటే జైల్లో పెట్టిస్తారా?
- మైలవరం నియోజకవర్గంలో 22 కొత్త ఎత్తిపోతల పథకాలకు శ్రీకారం చుట్టాం
- సున్నంపాడు గ్రామదర్శినిలో మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు

జి.కొండూరు (సున్నంపాడు): నాలుగేళ్లు తెలుగుదేశం పార్టీలో లబ్దిపొంది, కోట్ల రూపాయలు సంపాదించి తెలుగుదేశం పార్టీ నుండి వైకాపా తీర్థం పుచ్చుకోగానే నన్ను, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును నోటికొచ్చినట్లు తిడుతున్నారని, కేసులు వేస్తామని అంటున్నారని ఆంధ్రప్రదేశ్ జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు మైలవరం వైకాపా నాయకులను ఉద్దేశించి పరోక్షంగా విమర్శలు చేసారు. గురువారం జి.కొండూరు మండలంలోని సున్నంపాడు గ్రామంలో గ్రామదర్శిని-గ్రామవికాసం కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. దశాబ్దాలపాటు ప్రజల ముఖం చూడని నాయకులు ఇప్పుడు దొంగ డబ్బులతో వస్తున్నారని, చీరెలు ఇస్తున్నారని విమర్శించారు. కడప నుండి రౌడీలను తెచ్చి వేసేస్తామని కూడా అంటున్నట్లు ఆరోపించారు. కృష్ణాడెల్టా రైతులకు మేలు చేసే పట్టిసీమ ఎత్తిపోతల పథకం కట్టడం ప్రభుత్వం చేసిన తప్పా ? నవ్యాంధ్ర జీవనాడి పోలవరం ప్రాజెక్టు నిర్మించటం ప్రభుత్వం చేసిన నేరమా? అని ప్రశ్నించారు.

ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఓర్వలేక ప్రతిపక్ష పార్టీలు రాద్దాంతం చేస్తున్నట్లు మంత్రి ఉమా మండిపడ్డారు. నియోజకవర్గంలో ప్రతి గ్రామంలోను అభివృద్ధి కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపడుతున్నట్లు చీర పసుపు కుంకుమలతో నిరుపేదలకు ఇళ్ళు-ఇళ్ళ పట్టాలు అందజేస్తున్నట్లు చెప్పారు. నియోజకవర్గంలో కొత్తగా 22 ఎత్తిపోతల పథకాలను రూ.28.82 కోట్లతో శ్రీకారం చుట్టామని వీటి ద్వారా 1630.66 ఎకరాలకు సాగునీరు అందే ఆస్కారం ఉందని తెలియజేసారు. తెల్లదేవరపాడులో 14మందికి, సున్నంపాడులో 16మందికి ఈ సందర్భంగా నివేశన స్థలాల పట్టాలు అందజేసారు.

## అవంతీలో మెగా జాబ్ మేళా



భీమునిపట్నం: తగరపువలస అవంతీ ఇంజనీరింగ్ కళాశాలలో ఎ.పి.టి.ఎ. మరియు ఎ.పి.ఎస్.ఎస్.డి.సి సంయుక్తంగా మెగా జాబ్ మేళాను ఎ.పి.ఎస్.ఎస్.డి.సి మేనేజర్ బాల శ్రీనివాసరాజు,అవంతీ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి.కృష్ణయ్యలు ప్రారంభించారు.ఈ సందర్భంగా శ్రీనివాసరాజు మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతీ నిరుద్యోగ యువతకు ఉపాధి లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ నెల ప్రతీ జిల్లాలోను అనేక చోట్ల మెగా జాబ్ మేళాలను నిర్వహిస్తూ వేలాది మంది నిరుద్యోగులకు ఉపాధి కలిపిస్తున్నారని ఈ అవకాశాన్ని యువత వినియోగించు కోవాలని తెలియజేసారు .అనంతరం సుమారు 21 కంపినీలు సుమారు ఐదు వందలమందికి ఇంటర్వ్యూలు గ్రూప్ నిర్వహించారు. అందులో వందమందిని సెలక్ట్ చేశారు.ఇందులో జనరల్ సెక్రెటరీ డాక్టర్ ఎం.ప్రియంకా ఎం.డి.శ్రావణ్ కుమార్, ఇంజనీరింగ్ ప్రిన్సిపల్ డాక్టర్ టి.కృష్ణయ్య, డైరెక్టర్లు డాక్టర్ చంద్రశేఖర్, విశ్వప్రసాద్ ప్లేస్ మెంట్ ఆఫీసర్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## గడప గడపకి జనసేనపార్టీ మేనిఫెస్టో



గాజువాక: నియోజకవర్గంలోని 64వవార్డు ప్రాంతంలో జనసేనపార్టీ నాయకులు మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకట్రామయ్య ఆధ్వర్యంలో గురువారం గడపగడపకి జనసేనపార్టీ మేనిఫెస్టో కార్యక్రమాన్ని నిర్వహించారు. మేనిఫెస్టో లోని అంశాలను ప్రజలకు తెలియజేస్తూ, జనసేనపార్టీ సభ్యత్వ, ఓటరు నమోదు అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా చింతలపూడి మాట్లాడుతూ వచ్చెనెల అక్టోబర్ 31వ తేదీలోపు కొత్త ఓటర్ నమోదు, ఓటర్ లిస్టులో పేర్లలో తప్పులు, మార్పులు, చేర్పులు చేసుకోవాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో రమణ, యాదగిరి ప్రసాద్, వేగు ఆదిలక్ష్మి, పాలమూరు నాగమణి, రాజేష్, శివ, 64వ వార్డు జనసేన కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పేదల వైద్యానికి అధిక నిధులు

### పేద ప్రజలకు ఎమ్మెల్యే వాసుపల్లి భరోసా



విశాఖపట్నం: పేదల ఆరోగ్యానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ స్పష్టంచేశారు. పేద కుటుంబాల్లో ఎవరైనా అనారోగ్యం బారినపడితే అందోళన చెందవద్దని ప్రజాదర్బార్, డయల్ యువర్ ఎమ్మెల్యే, గ్రామదర్శినిలో ఈ విషయం తెలియజేయాలని, అత్యవసరమైతే వెంటనే ఫోన్ చేయాలని కోరారు. అన్ని తామే చూసుకుంటామని ముఖ్యమంత్రి సహాయనిధి, ఎన్టీఆర్ ఆరోగ్య భరోసా ద్వారా వైద్యానికి బరోసా అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో 28వ వార్డులో రూ. ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను నిరుపేదలకు అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అత్యవసర సమయాల్లో వైద్యం కోసం ప్రైవేటు ఆసుపత్రులకు వెళితే అసుపత్రి బిల్లులను భద్రపరచాలని సూచించారు. ఆసుపత్రిలోని ఏసి రూంలకు సాయం అందించదన్నారు. ఈ విషయాన్ని ప్రజలు గుర్తుంచుకోవాలన్నారు. కొన్ని ఆసుపత్రులల్లో అధికంగా బిల్లులు వేస్తున్నారని ఇది సరికాదన్నారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు బంటుపల్లి సూర్యనారాయణ, రాజ్యలక్ష్మి, డాక్టర్ విల్లూరి చక్రవర్తి, రామలక్ష్మి, జన్మభూమి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా నాయకుల పాదయాత్ర ....

కంచరపాలెం : వైకాపా ఉత్తర నియోజకవర్గం సమన్వయ కర్త కె.కె రాజు చేపట్టిన పాదయాత్ర మూడవరోజు గురవారం తాటిచెట్లపాలెంలో పాదయాత్ర చేపట్టారు. వారికీ సంఘీభావం తెలుపుతు వైకాపా 40 వ వార్డు అద్యక్షుడు గజ్జు వెంకటరెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కార్యకర్తలు , అబిమానులు ర్యాలీ గ బయలుదేరి వెళ్ళారు. ఈసందర్భంగా గజ్జు వెంకటరెడ్డి మాట్లడుతూ పార్టీ అదినేత జగన్ మోహన్ రెడ్డి చేపట్టిన పాదయాత్ర 3 వేల కిలోమీటర్లు పుర్తయిన సందర్బంగా సంఘీబావం తెలుపుతు వైకాపా ఉత్తర నియోజకవర్గం సమన్వయ కర్త కె.కె. రాజు ఈ పాదయాత్ర చేపట్టారని వారికి మద్దతుగా తాము యాత్రలో పాల్గున్నామన్నారు కార్యక్రమంలో షేక్ బాబ్జి, రామలక్ష్మి, ఆది లక్ష్మి , ప్రసాద్, పైడి రెడ్డి, విజయ్, దేముడు, సత్య తదితరులు పాల్గున్నారు.

## స్థానికులకు రిజర్వేషన్ లేదు

యానాం: పుదుచ్చేరి విశ్వవిద్యాలయంలో స్థానికులకు 25శాతం రిజర్వేషన్ ఇవ్వాలని వివిధ రాజకీయ పార్టీలు చేస్తున్న డిమాండ్‌కు ఎక్కడా ఆ నిబంధన లేదని విశ్వవిద్యాలయం ఉపకులపతి గుర్మిత్ సింగ్ స్పష్టంచేశారు. పుదచ్చేరి యూనివర్శిటీ రిజర్వేషన్ ఇవ్వాలంటూ అసెంబ్లీ ఇటీవలచేసిన తీర్మానంపై ఉప కులపతిఎదుట ప్రస్తావించగా కేంద్ర విశ్వవిద్యాలయాలలో ఎక్కడా ప్రత్యేకంగా స్థానిక విద్యార్థులకు రిజర్వేషన్ ఇవ్వాలన్న విధానం లేదన్నారు. పుదుచ్చేరిలో విశ్వవిద్యాలయం ఏర్పాటుకు స్థల బదలాయింపు చేసినప్పుడు స్థానిక యువతకు 25 శాతం ఇవ్వాలన్న షరతు లేదన్నారు. వచ్చే ఏడాది నుంచి మేనేజ్‌మెంట్ స్టాడిస్, ఇంటర్నేషనల్ బిజినెస్ కోర్సులలో ప్రవేశానికి కామన్ అడ్మిషన్ పరీక్షలో ఉత్తీర్ణులైనవారికి సీట్లు ఇస్తామన్నారు. 2019 మార్చిలో ఎంపిక నిర్వహిస్తామని దరఖాస్తుదారులు యూనివర్శిటీ వెబ్‌సైట్ వివరాలకు సందర్శించాలని కోరారు.

## తెలుగు విద్యార్థులకు పుదుచ్చేరిలో వసతిగృహం ఏర్పాటుచేయాలి

### విద్యార్థుల డిమాండ్

యానాం: వివిధ విద్యాకోర్సులలో చదువుకునేందుకు పుదుచ్చేరిలో ప్రవేశంచేసిన తెలుగు విద్యార్థులకు ప్రత్యేక వసతి గృహాన్ని ఏర్పాటుచేయాలని తెలుగు విద్యార్థులు డిమాండ్ చేశారు. పుదుచ్చేరిలోని మాహే ప్రాంత విద్యార్థులకు పుదుచ్చేరి ప్రభుత్వం ఇప్పటికే వసతి గృహాన్ని ఏర్పాటుచేసి వారికి అన్ని సదుపాయాలు కల్పించారని అదేమాదిరిగా పుదుచ్చేరికి 900 కిలోమీటర్ల దూరంలో ఉన్న యానాం విద్యార్థులు అక్కడికెళ్ళి చదువుకోవాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తంచేశారు. తెలుగు విద్యార్థుల కొరకు అన్ని సౌకర్యాలతో కూడిన భవనాన్ని నిర్మించి విద్యార్థులకు చేయూత నివ్వాలన్నారు. ఈ విషయంపై పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి క్రిష్ణారావు వత్తిడి తీసుకువచ్చి ఈ నిర్మాణానికి స్థల కేటాయింపు బడ్జెట్‌లో నిధులు వచ్చేలా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తిచేయనున్నట్లు తెలిపారు. ఈ విషయంపై పుదుచ్చేరి ముఖ్యమంత్రి వి. నారాయణసామికి లెఫ్టినెంట్ గవర్నర్ కిరణ్‌బేడికి వేరువేరుగా విజ్ఞప్తిచేయనున్నట్లు తెలిపారు.

## 2వ తేదీన ఆర్.బి. పట్నంలో వ్యాసరచన పోటీలు

పెద్దాపురం: భారత రెండవ ప్రధాని లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నట్లు వివేకానంద యూత్ సభ్యుడు మన్యం చిన్న తెలిపారు. జడ్.పి. పాఠశాలలో వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో లాల్‌బహుదూర్ శాస్త్రి జీవిత చరిత్రపై వ్యసరచన పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆశక్తిగలవారు 1వ తేదీ సాయంత్రంలోగా, ఫోన్‌ద్వారాగాని, నేరుగాగాని హైస్కూలు వద్ద పేర్లు నమోదుచేసుకోవాలని కోరారు. వివరాలకు 9393067555 నెంబరుకి సంప్రదించవలసిందిగా తెలిపారు.

## ఎన్.టి.ఆర్. కాలనీలో అంగన్‌వాడీ కేంద్రం

పెద్దాపురం: మహిళలు స్వతంత్రంగా జీవిస్తూ, కుటుంబ పోషణకు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఉపముఖ్యమంత్రి, హెూంమంత్రి చినరాజప్ప అన్నారు. స్థానిక పాండవులమెట్ట వద్ద గల ఎన్‌టీఆర్ కాలనీలో ఆదర్శ అంగన్‌వాడీ కేంద్రం ను చినరాజప్ప ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం మహిళల అభ్యున్నతికి, అభివృద్ధికి ప్రవేశపెట్టిన అనేక పథకాలను సద్వినియోగం చేసుకొని స్వతంత్రంగా కుటుంబ భారంలో పాలుపంచుకోవాలని కోరారు. ఈ కాలనీలో ప్రత్యేకంగా నూతన భవన నిర్మాణానికి స్థలం పరిశీలిస్తే నిధులు కేటాయించబడునని మంత్రి తెలిపారు. ఈ సమావేశంలో చైర్మన్ రాజా సూరిబాబురాజు, 27వ కౌన్సిలర్ మండల హరిబాబు, కమీషనర్ శేషాద్రి, డిఎస్‌పి సిహెచ్ రామారావు, సిఐ యువకుమార్, ఎస్‌ఐ భగవాన్ అంగన్‌వాడీ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## రూ.10 కోట్లు ప్రభుత్వ నిధులతో పరవాడ రహదార్లు విస్తరణ



పరవాడ : రూ. 10కోట్లు ప్రభుత్వ నిధులతో పరవాడ సినిమాలు జంక్షన్ నుంచి స్వయంవరం మీదుగా కలపాక వెళ్లే రహదారి విస్తరణ పనులకు గురువారం ఉదయం స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యనారయణ మూర్తి శంకుస్థాపన చేశారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు సత్యనారయణమూర్తీ మాట్లాడుతూ టిడిపి తోనే గ్రామాభివృద్ధి సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమం పరవాడ ఎంపిపి మాసవరపు అప్పలనాయుడు, పరవాడ జడ్పీటీసీ పైల జగన్నాథరావు, పరవాడ తహశీల్దార్ కెవివి వెంకటశివ, ఎమ్ డిఓ కరుణ కుమారి, ఈ వార్డు హేమసుందర్ రావు, మండలం టిడిపి అద్యాక్షులు బోండా సన్ని దేముడు, వెన్నెలపాలెం ఎంపిటిసి పైలసన్యాసిరావు, మండల టిడిపి ప్రదాన కార్యదర్శి పైల రామచంద్రరావు, జన్మభూమి కమిటి మెంబర్ రెడ్డి శ్రీనువాసరావు, భరణికం తాజామాజీ సర్పంచ్ బొండా తాతారావు, వియ్యపు చిన్న తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి నెట్ బాల్ పోటీలు ప్రారంభం



భీమునిపట్నం: 64వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్లో బాగంగా ఎ.పి సి.ఎం.కప్ లో అండర్ 14, సన్ స్కూల్ గ్రౌండ్ లో జిల్లా నెట్ బాల్ సెలక్షన్స్ అండ్ టోర్నమెంట్ పోటీలను సన్ స్కూల్ డైరెక్టర్ కైతపల్లి శ్రీనివాసరావు అండర్ 14 నెట్ బాల్ పోటీలను ప్రారంభించారు. అలాగే అండర్ 17 జిల్లా నెట్ బాల్ పోటీలు స్థానిక సెయింటాన్స్ ఎయిడెడ్ బాలికల ఉన్నత పాఠశాల గ్రౌండ్ లో సెయింటాన్స్ ఎలిమెంటరీ స్కూల్ హెచ్.ఎం. సిస్టర్ జెస్సీ మిరిండా ప్రారంభించారు. ఈ పోటీలకు పదమూడు స్కూల్స్ నుంచి సుమారు రెండు వందలమంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. అండర్ 14 నెట్ బాల్ బాలికల విబాగంలో విన్నర్స్‌గా శ్రీ చైతన్య స్కూల్ స్టీల్ ప్లాంట్ విద్యార్థులు, రన్నర్స్‌గా ప్రేమ సమాజం హై స్కూల్ విద్యార్థులు, అండర్ 14 నెట్ బాల్ బాలురు విబాగంలో విన్నర్స్‌గా శ్రీ చైతన్య స్కూల్ స్టీల్ ప్లాంట్ విద్యార్థులు, రన్నర్స్‌గా ది సన్ స్కూల్ విద్యార్థులు, అండర్ 17 నెట్ బాల్ బాలికల విబాగంలో విన్నర్స్ గా శ్రీ చైతన్య స్కూల్ స్టీల్ ప్లాంట్ విద్యార్థులు, రన్నర్స్ గా ది సన్ స్కూల్ విద్యార్థులు, అండర్ 17 నెట్ బాల్ బాలురు విబాగంలో విన్నర్స్ గా శ్రీ చైతన్య స్కూల్ స్టీల్ ప్లాంట్ విద్యార్థులు, రన్నర్స్ గా శ్రీ ప్రకాష్ స్కూల్ విద్యార్థులు పాయకరావుపేట. ఈ పోటీలకు ముఖ్యఅతిదులుగా ఎస్.జి.ఎఫ్. ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎన్.లలిత్ కుమార్, జిల్లా నెట్ బాల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎన్.సురేష్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ ఎ.కనకరాజు లు పాల్గొన్నారు. ఈ పోటీలకు సెయింటాన్స్ ఎయిడెడ్ బాలికల ఉన్నత పాఠశాల పి.ఇ.టి నల్లా శ్రీను, పి.డి.అప్పలరాజు, పి.ఇ.టి.లు అరుణ్ కుమార్, ఎన్.లక్ష్మిలు పోటీలను నిర్వహించారు. ఇందులో ప్రావీణ్యం పొందిన బాలబాలికలను ఎంపిక చేసి రాష్ట్ర స్థాయి పోటీలకు పంపనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## అట్టహాస్యముగా ప్రారంభమైన శ్రీ సత్యదేవ కేఫ్



అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం ఆర్టీసీ కాంప్లెక్స్ నందు గురువారం ఉదయం 8-30 ని.లకు గ్రామస్థులకు, భక్తులకు అందుబాటులో ఉండే విధంగా సరసమైన ధరలకు శ్రీ సత్యదేవ కేఫ్ నూతనంగా ప్రారంభించడమైనది. ఈ ప్రారంభోత్సవంలో గ్రామ పెద్దలు మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని నూతనంగా ప్రారంభించిన ఈ శ్రీ సత్రదేవ కేఫ్ దినదినాభివృద్ధి చెందాలని ఆశీర్వాదములు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీ సత్యదేవ కేఫ్ మేనేజ్‌మెంట్ సభ్యులు మాట్లాడుతూ సత్యదేవుని దర్శనానికి వచ్చిన భక్తులకి రుచికరమైన శాఖాహారాన్ని, టిఫిన్స్ అందించడం కోసం ఈ నూతన క్యాంటీన్ ఓపెనింగ్ చేశామని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్యదేవ కేఫ్ మేనేజ్‌మెంట్ సభ్యులు సుదాబత్తుల.మహేష్(మణికంఠ), నందాబత్తుల.లచ్చన్నదొర(చిన్నరాజా), బదిరెడ్డి.వెంకటేష్, సిద్దా.లోవదొర, సిద్దా.రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఏవియన్ ఎన్‌సిసి కాడిట్లతో బీచ్ శుభ్రం




విశాఖపట్నం: స్వచ్ఛత్ హి సేవ కార్యక్రమంలో భాగంగా మరియు కళాశాల వైస్ చైర్‌పర్సన్ శ్రీమతి ఎ . ఇంద్రాణి జగ్గరావు జన్మదినోత్సవం పురస్కరించుకొని మిసెస్ ఏవిఎన్ కళాశాలకు చెందిన 13 ఆంధ్రా బెటాలియన్ ఎన్‌సిసి కెడిట్లు ఆర్‌కె బీచ్‌ను శుభ్రం చేశారు. కళాశాల ఎన్‌సిసి అధికారి కెప్టెన్ డాక్టర్ ఎన్. రామకృష్ణ పర్యవేక్షణలో 55 నుండి ఎన్‌సిసి కెడిట్లు పాల్గొని ఆర్‌కె బీచ్ నుండి పాండురంగపురం వరకుగల బీచ్ ప్రాంతాన్ని శుభ్రపరిచారు. గణేష్ నిమజ్జనం అనంతరం వచ్చిన వ్యర్థపదార్థాలు, చెత్త, ప్లాస్టిక్ కవర్లు మొదలగువాటిని తొలగించారు. ఈ సందర్భంగా కెప్టెన్ డాక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ విశాఖనగరం పర్యటక ప్రాంతంగా మంచిపేరు రావాలంటే బీచ్‌లు అహ్లాదకరంగా ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంనకు ముఖ్యఅతిథిగా కళాశాల ఐక్యూఎసి కన్వీనర్ మరియు యుజిసి కో ఆర్డినేటర్ అయిన డాక్టర్ ఎస్ శ్రీనివాసరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖబీచ్‌ను సుందరంగా మరియు శుభ్రంగా ఉంచుకోవడం మన బాధ్యత అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీచ్ సందర్శకులు కూడా పాల్గొన్నారు.

## దళిత వాడలో ప్రభలే అంటువ్యాధులుపై తగిన శ్రద్ధ తీసుకోవాలని వినతి

అన్నవరం: తూ.గో.జిల్లా అన్నవరం గ్రామంలో గల మాల,మాదిగ పేటలలో ఇటీవల వర్షముల ప్రభావంతో అత్యధికంగా మలేరియా, టైఫియిడ్ , డెంగు వంటి జ్వరాలు నమోదవుతున్న గ్రామంలో ఉన్న అధికారులు పట్టించుకోకపోవడంపై అన్నవరం స్థానిక వైయస్‌ఆర్ కాంగ్రెసు పార్టీ స్థానిక నాయకులు గ్రామదర్శినిలో భాగంగా వచ్చిన మండల స్పెషల్ ఆఫీసర్‌కు, పంచాయతీ సెక్రటరీ రామ్ శ్రీనివాస్, మండల వైస్ ప్రెసిడెంట్ బొమ్మిడి. సత్యనారాయణ, రాజాల. చిట్టిబాబు సమక్షంలో వైసీపీ నాయకుడు సరమర్ల. మధుబాబు ఆద్వర్యంలో ఫిర్యాదు చేయడం జరిగింది. అలాగే మాలపేటలో ఉన్న బహిరంగ మల విసర్జన దొడ్డి వద్ద మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టాలని స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా బాత్ రూములు నిర్మాణాలు కొరకు చర్యలు చేపట్టి పారిశుధ్యం, పరిశుభ్రతకు చర్యలు చేపట్టి జ్వరాలు తదితర అంటు వ్యాధులు నివారించడానికి తగు అవసరమైన నిర్ణయాలు చెయ్యాలని ఫిర్యాదు చేస్తూ వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో సరమర్ల.మధుబాబు, రాయి. శ్రీనివాసు, తాటిపాక.శ్రీను, యు.రావణ, పండుగ.శ్రీను, బోడపాటి. సత్యకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జగనన్నకు తోడుగా పాదయాత్రలు




వైఎస్సార్సీపీ నగర అధ్యక్షుడు పశ్చిమ నియోజవర్గ సమన్వయకర్త మళ్ల విజయప్రసాద్ ఆధ్వర్యంలో కొత్త పాలెం నుండి మర్రిపాలెం వరకు పాదయాత్ర నిర్వహించారు ...

## దక్షిణ నియోజకవర్గంలో





డీ ఆర్ ఎం ఆఫీస్ నుండి దొండపర్తి, న్యూ కాలనీ , ఎరుకుమాంబ గుడి , దండుబజార్ నుండి కళా హాస్పిటల్ వరకు పాదయాత్ర కొనసాగింది. పరదేసిఅమ్మవారి గుడి, శ్రీ శ్రీ శ్రీ చింతామణి గణపతి దేవాలయం, న్యూ కాలనీ శ్రీ లక్ష్మీ గణపతి ఆలయం , దొండపర్తి ఎరుకుమాంబ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ పాదయాత్రలో దక్షిణ నియోజకవర్గ పరిధిలోని నాయకులు పాల్గున్నారు.





## వైకాపా సంఘీభావ పాదయాత్ర

### తాటిచెట్లపాలెం లో బహిరంగ సభ



అక్కయ్యపాలెం : వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై.యస్ జగన్మోహన్ రెడ్డి గారు ప్రజాసంకల్పయాత్ర పాదయాత్ర 3000 కి.మి మైలురాయిని పూర్తిచేస్తున్న సందర్భంగా జగనన్నకి తోడుగా ఉత్తర నియోజకవర్గ లో ఆ పార్టీ సమన్వయకర్త కె.కె.రాజు మూడు రోజుల పాటు అనగా 25, 26, 27 తేదీల లో పాదయాత్ర చేయతలపెట్టారు. మూడవ రోజు అనగా గురువారం ఉదయం 9 గంటలకు 35వ వార్డు కప్పరాడ నుండి మొదలై లక్ష్మి నారాయణ పురం, పోర్ట్ క్వార్టర్స్, నరసింహ నగర్, అబిద్ నగర్, మీదుగా 32వ వార్డు లో శ్రీనివాసనగర్, రామచంద్రనగర్, ముస్లిం తాటిచెట్లపాలెం మీదుగా తాటిచెట్లపాలెం జాతీయ రహదారి ప్రక్కన గల ఆంజనేయ స్వామి గుడి వద్ద జరిగిన భారీ బహిరంగ సభకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు ఎల్లాజిరావు, జి.వి.రమణి, సారిపల్లి గోవింద్, ముత్యం సూర్యారావు, షేక్ జబెల్, కె.వి. బాబా, దుప్పలపూడి శ్రీనివాస్, పైడి రమణ, కట్టుమూరి సతీష్,సనపల చంద్ర మౌళి, కె. పి.రత్నాకర్, బొడ్డు ఎర్రినాయుడు,గుజ్జు వెంకట రెడ్డి, చల్లా ఈశ్వరరావు మరియు వై కా పా నాయకులు ఆళ్ళ శివగణేష్, పి.బాబ్జి, సేనాపతి అప్పారావు, ఆర్. వెంకటరమణ, బర్కత్ ఆలీ, రాయుడు శ్రీను, రాధ మరియు వైస్సార్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**ఉత్తర నియోజికవర్గలో వైకాపా బహిరంగ సభ**

వైస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వై యెస్ జగన్మోహన్ రెడ్డి చేస్తున్న ప్రజాసంకల్ప యాత్ర 3000 కిలో మీటర్లు అధికమించిన సందర్భంగా జగనన్న కు తోడుగా వైస్సార్ కాంగ్రెస్ ఉత్తర నియోజికవర్గ సమన్వయకర్త కె.కె.రాజు గత మూడు రోజుల నుండి నియోజకవర్గ లో పాదయాత్ర చేసి గురువారం 34 వార్డులో గల తాటిచెట్లపాలెం లో ముగించి బారి బహిరంగ సభ ఏర్పాటు చేశారు ఈ సభకు ముఖ్య అతిధిగా వైస్సార్ కాంగ్రెస్ విశాఖ పార్లమెంట్ జిల్లా అధ్యక్షుడు తైనాల విజయ కుమార్ మరియు నియోజికవర్గలో గల అన్ని వార్డు ల అధ్యక్షులు అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు , మహిళ లు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా ముందుగా తైనాల విజయ కుమార్ మాట్లాడుతూ మన జగన్మోహన్ రెడ్డి గారు ప్రజా సంకల్ప యాత్ర ద్వారా ప్రజలు సమస్యలు తెలుసుకుంటు ఉంటే మన ముఖ్యమంత్రి చంద్రబాబు విదేశాల లో తిరుగుతూ ప్రభుత్వ ధనం వృధా చేస్తున్నారు అని అన్నారు , కె.కె.రాజు మాట్లాడుతూ అమలు కానీ హామీలు ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు కు వచ్చే ఎన్నికల్లో మనమందరశీ సరైన బుద్ధి చెప్పి వైస్సార్ కాంగ్రెస్ పార్టీ ని గెలిపించుకోవాలని తద్వారా మన జగనన్నను సీఎం ను చేయాలని కోరుతూ అన్న వస్తున్నాడు నవరత్నాలు తేస్తున్నాడు అనే పథకాలను ప్రత్యేక చదివి వినిపించి పార్టీ కేడర్ అంతా బడుగు, బలహీన వర్గాల ప్రజల కు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారి అభ్యున్నతి కి కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు

## ముఖ్యమంత్రి ఆర్థిక సహాయనిధి

## రూ.3,66,270/-లు మంజూరు

### ఏపీ మంత్రి దేవినేని ఉమా



జి.కొండూరు:- అన్నదాతలకు వరప్రదాయిని చంద్రన్న రైతు రథం అని రైతులకు సబ్సిడీపై ట్రాక్టర్లు అందించాలన్న సదుద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంకల్పించారని ఏపీ జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు తెలిపారు. గురువారం జి.కొండూరు మండల పర్యటలో భాగంగా వచ్చిన మంత్రి ఉమా జి.కొండూరు గ్రామానికి పజ్జూరు శ్రీనివాసరావు, పజ్జూరు రాందాసు, పజ్జూరు వెంకటేశ్వరరావులకు, కవులూరు గ్రామానికి చెందిన పరసా పాపారావు, నూతక్కి అమ్ములయ్య, గరిమెళ్ళ అశోక్ లకు చంద్రన్న రైతురథం ట్రాక్టర్లను అందజేశారు. వ్యవసాయాన్ని ఆధునీకరించాలన్న సదాలోచనతో చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వం అన్నదాతలకు సబ్సిడీపై ట్రాక్టర్లు పంపిణీ చేస్తుందని మంత్రి ఉమా స్పష్టం చేసారు. రూ.3,66,270/-లు ముఖ్యమంత్రి ఆర్థిక సహాయనిధి చెక్కులను మంత్రి ఉమా లబ్ధిదారులకు మంత్రి ఉమా పంపిణీ చేసారు. దీనిలో కవులూరు గ్రామానికి చెందిన ఈలప్రోలు సాంబశివరావుకు రూ.80వేలు, మునగపాడు గ్రామానికి చెందిన రేపాన లక్ష్మికి రూ.50వేలు, కేతనకొండ గ్రామానికి చెందిన సయ్యద్ సానియాకు రూ.15వేలు, ఫెర్రీకి చెందిన పసుపులేటి లక్ష్మికు రూ.48వేలు, వడుగువీర్లంకరాజు కు రూ. 28వేలు, కొండూరు గ్రామానికి చెందిన దాడి శ్రీనివాసరావుకు రూ.70వేలు, కుంచం వరలక్ష్మి కు రూ.20వేలు, హనుమాన్ పేటకు చెందిన కోనేటి కృష్ణకు రూ.33,270లు, మైలవరంకు చెందిన కట్టా శ్రీదేవి కు రూ.12వేలు, షాబాద గ్రామానికి చెందిన గుంజి వెంకటేశ్వరరావు కు రూ.10వేలు అందజేసారు.

## మోదీ ఉద్దేశాలపై ఎలాంటి అనుమానాలు లేవు

### రాఫెల్ విషయంలో ప్రధానికి మద్దతు పలికిన శరద్ పవార్

ముంబయి: రాఫెల్ యుద్ధ విమానాల కొనుగోలు ఒప్పందంపై ఫ్రాన్స్ మాజీ అధ్యక్షుడు ఫ్రాన్స్వా హోలన్ చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో రాజకీయ దుమారం రేగింది. ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందంటూ కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రతిపక్షాలు తీవ్రంగా మండిపడుతున్నాయి. ఇదిలా ఉండగా ఎన్సీపీ అధ్యక్షుడు శరద్ పవార్ మాత్రం రాఫెల్ విషయంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీకి మద్దతు పలికారు. మోదీ ఉద్దేశాలపై ప్రజలెవరికీ ఎలాంటి అనుమానాలు లేవన్నారు.

ఓ మరాఠీ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో శరద్ పవార్ మాట్లాడుతూ.. యుద్ధ విమానాలకు సంబంధించి సాంకేతిక వివరాలను చెప్పాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేయడం అర్థరహితం. యుద్ధవిమానాల ధరలను బహిర్గతం చేయడం వల్ల ప్రభుత్వానికి ఎలాంటి నష్టం లేదు.






## అక్టోబర్ 12 నుంచి బతుకమ్మ చీరల పంపిణీ

హైదరాబాద్ : అక్టోబర్ 12 నుంచి బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తున్నట్లు ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ ప్రకటించారు. మాసబ్ట్యాంక్‌లోని పురపాలక శాఖ కమిషనర్ కార్యాలయంలో బతుకమ్మ చీరలను కేటీఆర్ పరిశీలించారు. అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. ఈ ఏడాది 95 లక్షల చీరలు పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఇప్పటికే జిల్లాలకు 49 లక్షల చీరలు పంపిణీ చేశామన్నారు. 80 రకాలైన రంగులలో జరీ అంచు పాలిస్టర్‌తో చీరలను తయారు చేసినట్లు మంత్రి వెల్లడించారు. ఒక్కో చీర ఖరీదు రూ. 290 కాగా.. చీరల నాణ్యత విషయంలో ఎక్కడా రాజీపడలేదని కేటీఆర్ స్పష్టం చేశారు. చివరి చీరను చివరి మహిళకు ఇచ్చే వరకు ఈ ప్రక్రియ కొనసాగుతుందన్నారు.






# డాక్టర్ పైడి వెంకటరమణమూర్తి అను నేను

- రాజన్న ఆశయం కోసం, జగనన్నకు తోడుగా మీతోనే ఉంటా
- ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు నింపేందుకే రాజకీయల్లో చేరా
- దక్షిణంలో డా॥ పి.వి.ఆర్ మొదటి బహిరంగ సభ అదుర్స్



విశాఖసిటీ : జననేత, వైయస్ఆర్‌సీపీ అధినేత వైఎస్.జగన్మోహన్‌రెడ్డి ప్రజా సంకల్పయాత్ర పేరుతో ఆంధ్రరాష్ట్ర నలుమూలలా అలుపెరుగని బాటసారిగా పాదయాత్ర చేస్తూ 3000 కిలోమీటర్లు పూర్తయిన సందర్భంగా పార్టీ శ్రేణుల పిలుపుమేరకు నియోజకవర్గాలలో జగనన్నకు తోడుగా సంఘీభావ యాత్ర సమన్వయకర్తల ఆధ్వర్యంలో నిర్వహి స్తున్నారు. ఇందులో భాగంగా విశాఖ దక్షిణ నియోజకవర్గంలో ఇటీవల కాలంలో నియోజకవర్గ సమన్వయకర్తగా బాధ్యతలు స్వీకరించిన కళా ఆసుపత్రి అధినేత, సంఘసేవకులు డా॥పైడి వెంకట రమణమూర్తి ఆధ్వర్యంలో ప్రజా సంకల్ప యాత్రకు సంఘీభావంగా జగనన్నకు తోడుగా దక్షిణ నియోజకవర్గంలో వున్న అన్ని వార్డులను కలుపుకుంటూ ప్రతి బూత్‌స్థాయి ఏరియాలలో కాలినడకన పర్యటించి ప్రజల కష్టసుఖాలు తెలుసుకుంటూ మూడురోజులు పాదయాత్ర నిర్వహించారు. గురువారం సాయంత్రం స్థానిక జైలురోడ్డులో భారీ బహిరంగ సభను నిర్వహించారు. ఈ సభకు డా॥ రమణమూర్తి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో డా॥పైడి వెంకట రమణమూర్తి మాట్లాడుతూ డాక్టర్ పైడి వెంకటరమణమూర్తి అను నేను అంటూ తన ప్రసాంగాన్ని ప్రరంభించారు. విశాఖ మహానగరంలో గత 36 సం॥ నుండి డాక్టర్ వృత్తిలో కొనసాగుతూ మహానగర వైద్యాధికారిగా తన సేవలను అందించారని ఆయన గుర్తు చేశారు. బడుగు, బలహీన వర్గాల వారికి సేవ చేయాలని దృక్పథంతో కళా ఆసుపత్రిని స్థాపించి ఎంతోమంది అభాగ్యులకు ఉచితంగా వైద్యసేవలను అందిస్తున్నానని ఆయన అన్నారు. దివంగతనేత డా॥వైఎస్.రాజశేఖర్‌రెడ్డి హయాంలో విద్య, వైద్యం ప్రతి ఒక్కరికి అందాలనే ఉద్ధేశ్యంతో ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టారని, ఆయన మరణా నంతరం ఆరోగ్యశ్రీ పథకాన్ని పాలకులు నీరుగార్చే విధంగా తయారుచేశారని ఆయన అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ఏర్పాటైన వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ అధినేత వైఎస్.జగన్మోహన్‌రెడ్డి సారథ్యంలో ప్రజలకు మరింత చేరువవ్వేందుకు ప్రతి ఒక్కరి కళ్లల్లో వెలుగులు నింపేందుకే తాను రాజకీయాలలో చేరానని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రజల కష్టసుఖాలు తెలుసుకునేందుకు జగన్మో హన్‌రెడ్డి నిర్వహిస్తున్న ప్రజాసంకల్పయాత్రకు సంఘీభావంగా జగనన్నకు తోడుగా దక్షిణ నియోజకవర్గంలో అన్ని వార్డులను పర్యటించా నని అన్నారు. ఈ పర్యటనలో ప్రజలు ఎన్నో రకాల ఇబ్బందులకు గురవుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. కొంతమంది మహిళలు కనీస సౌకర్యాలు లేమితో ఇబ్బందులు పడుతున్నామని, తమ గోడును పట్టించుకునే నాథుడే కరువయ్యాడని తెలియజేశారన్నారు. రానున్న రోజుల్లో జగన్మోహన్‌రెడ్డి సారథ్యంలో దక్షిణ నియోజక వర్గంలో వైకాపా జెండా ఎగురవేస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అనంతరం డా॥రమణమూర్తి పార్టీ ప్రతిజ్ఞ చేసి ఈ దక్షిణ నియోజకవర్గ ప్రజల సాక్షిగా ప్రజలకు, పార్టీకి విధేయుడిగా వుంటానని సభాము ఖంగా ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమంలో దక్షిణ వై ఎస్ ఆర్ సిపి సమన్వయకర్త డాక్టర్ పైడి వెంకటరమణ మూర్తి సభా అధ్యక్షత వహించారు. రాష్ట్ర అదనపు కార్యదర్శి పక్కి దివాకర్ , రాష్ట్ర అధికార ప్రతినిధి జాన్ వెస్లీ , నగర మహిళ అధ్యక్షురాలు గరికన గౌరి , నగర యువజన విభాగం అధ్యక్షుడు కొండా రాజీవ్ గాంధీ, వైఎస్ఆర్ సిపి నాయకుడు, కాపు సంఘం నాయకుడు రామ జోగినాయుడు , దక్షిణ నియోజకవర్గ పరిధిలోని అన్ని వార్డ్ ల అధ్యక్షులు,అనుబంధ సంఘాల నాయకులు, అధిక సంఖ్యలో సుమారు 5000 మంది కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.



## కొరియా ఓపెన్‌లో క్వార్టర్స్ చేరిన సైనా



ఢిల్లీ: కొరియా ఓపెన్ బీడబ్ల్యూఎఫ్ ప్రపంచ టూర్ 500 బ్యాడ్మింటన్ టోర్నీలో భారత స్టార్ షట్లర్ సైనా నెహ్వాల్ వరుస విజయాలతో దూసుకెళ్తోంది. దక్షిణ కొరియా షట్లర్ కిమ్తో గురువారం జరిగిన ప్రీక్వార్టర్స్‌లో అద్వితీయ ప్రదర్శన కనబర్చిన సైనా నెహ్వాల్ వరుస సెట్లలో గెలుపొంది క్వార్టర్‌ఫైనల్స్‌లోకి ప్రవేశించింది. కేవలం 37 నిమిషాల వ్యవధిలో ముగిసిన ఈ మ్యాచ్‌లో సైనా నెహ్వాల్ 21-18, 21-18 తేడాతో విజయాన్ని అందుకుంది. క్వార్టర్స్‌లో జపానీస్ షట్లర్ ఒకుహరతో సైనా నెహ్వాల్ ఢీకొట్టనుంది. ఒకుహరతో చివరిగా ఆడిన రెండు మ్యాచ్‌ల్లోనూ సైనా నెహ్వాల్ ఓడిపోయింది. ఈ నేపథ్యంలో.. క్వార్టర్స్‌లో ప్రతీకారం తీర్చుకోవాలని ఈ భారత షట్లర్ ఉవ్విళ్లూరుతోంది. ఈరోజు ప్రీక్వార్టర్స్ మ్యాచ్ ఆరంభంలోనే 10-2తో సైనా నెహ్వాల్ ఆధిక్యంలోకి దూసుకెళ్లగా.. మధ్యలో అనూహ్యంగా పుంజుకున్న కిమ్ 11-8కి ఆధిక్యాన్ని తగ్గించింది. కానీ.. పట్టు వదలకుండా పోరాడిన సైనా నెహ్వాల్ మళ్లీ 16-10తో ఆధిక్యాన్ని పెంచుకున్నా.. కొద్దిసేపటికే 18-18తో కిమ్ పాయింట్లను సమం చేసింది. దీంతో.. తొలి సెట్‌పై ఉత్కంఠ నెలకొన్నా.. భారత షట్లర్ ప్రత్యర్థికి అవకాశం ఇవ్వకుండా మొదటి సెట్‌ని 21-18తో ముగించింది.

రెండో సెట్‌లో సైనా నెహ్వాల్‌కి ఊహించని ప్రతిఘటన ఎదురైంది. ఆరంభంలోనే 8-1తో కిమ్ ఆధిక్యాన్ని అందుకుంది. కానీ.. ఒత్తిడిలో ఆడటాన్ని బాగా అలవాటు చేసుకున్న సైనా నెహ్వాల్ కొద్దిసేపటికే కిమ్ ఆధిక్యాన్ని 10-13కి తగ్గించి.. ఆ తర్వాత ఒక్కసారిగా 17-13తో దూసుకెళ్లింది. దీంతో.. ఒత్తిడికి గురైన కిమ్ ఆఖర్లో పుంజుకో లేకపోయింది.

## యో-యో టెస్టుకు కోహ్లీ!



దుబాయ్: వెస్టిండీస్‌తో టెస్ట్ సిరీస్‌లో భాగంగా టీమిండియా సారథి విరాట్ కోహ్లీ యో-యో టెస్టుకు వెళ్లనున్నాడు. ఫిట్‌నెస్‌ను నిరూపించుకోవడానికి సెప్టెంబరు 28న యో-యో టెస్టుకు హాజరవనున్నాడని సమాచారం. ఈ ఏడాది ఫిట్‌నెస్‌కి సంబంధించి కోహ్లీ ఇబ్బందులు ఎదుర్కొన్న విషయం తెలిసిందే. ఆసియాకప్‌కు దూరమవ్వడానికి ఇది కూడా ఒక కారణం. దీంతో యో-యో టెస్టుకు హాజరవ్వాల్సిందిగా సెలెక్టర్లు సూచించినట్లు తెలుస్తోంది.

ఇటీవల కాలంలో క్రికెటర్ల తమ ఫిట్‌నెస్‌ను నిరూపించుకోవడానికి యో-యో టెస్టును తప్పని సరిచేసిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా ఈ ఏడాది జూన్‌లో అంబటి రాయుడు, మహమ్మద్ షమీ యో-యో టెస్టులో పాల్గొనప్పుడు విఫలమయ్యారు. ఇప్పుడు ఆసియా కప్‌లో భాగంగా దుబాయ్‌లో ఉన్న టీమిండియా ఆటగాళ్లు కూడా స్వదేశానికి తిరిగి వచ్చిన తర్వాత యో-యో టెస్టులో పాల్గొనాల్సి వస్తుంది.

అయితే యో-యో టెస్టులో కోహ్లీ సునాయాసంగా పాసవ్వగలడనే అంచనాలు న్నాయి. వెన్నునొప్పి కారణంగా ఆసియాకప్ నుంచి కోహ్లీ తప్పుకోవడంతో జట్టు సారథి పగ్గాలు రోహిత్ శర్మకు అప్పగించిన విషయం తెలిసిందే. ఆసియా కప్‌లో భాగంగా భారత్ ఫైనల్‌కు దూసుకెళ్లింది. శుక్రవారం భారత్-బంగ్లాల మధ్య ఫైనల్ మ్యాచ్ జరగనుంది.

## అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా బాబు కుటుంబం



పెద్దాపురం: ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడిపై వైఎస్సార్‌సీపీ నాయకురాలు లక్ష్మీ పార్వతి మండి పడ్డారు. పెద్దాపురంలో విలేకరులతో మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్‌లో అవినీతికి కేరాఫ్ అడ్రస్ చంద్రబాబు, ఆయన తనయుడు లోకేష్ బాబులేనని విమర్శించారు. అభివృద్ధి ఎన్టీఆర్, రాజశేఖర్ రెడ్డి హయాంలోనే జరిగిందని వ్యాఖ్యానించారు. ఇప్పటివరకు జరిగిన అభివృద్ధి పనుల్లో రూ.37 వేల కోట్లు దారి మళ్లాయని కాగ్ నివేదిక ఇచ్చిందని తెలిపారు. రాజశేఖర్ రెడ్డి హయాంలో 45 లక్షల హెక్టార్లలో పంట సంవృద్ధిగా సాగితే..చంద్రబాబు హయాంలో 30 లక్షల హెక్టార్లకు వ్యవసాయం పడిపోయిందని వెల్లడించారు.

చంద్రబాబు ఇస్తానన్న కాపు రిజర్వేషన్లు అనేవి కంటి తుడుపు చర్యలేనని వ్యాఖ్యానించారు. చంద్రబాబు హయాంలోనే హత్యా రాజకీయాలు జరిగాయని అన్నారు. 19 మంది వైఎస్సార్‌సీపీ కార్యకర్తలను హత్య చేయించడం, అక్రమ కేసులు బనాయించిన ఘనత చంద్రబాబుదేనన్నారు. చంద్రబాబు ఓటుకు నోటు కేసులో అడ్డంగా దొరికి అమరావతికి పారిపోయి వచ్చారని ఎద్దేవా చేశారు. వ్యవసాయం దండగ అన్న చంద్రబాబు, ఐక్యరాజ్య సమితి సమావేశాల్లో పాల్గొని వ్యవసాయం గురించి మాట్లాడతాననటం హాస్యాస్పదంగా ఉందన్నారు.

పోలవరం, పట్టిసీమ ప్రాజెక్టులలో రూ.12 వేల 350 కోట్ల అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. అరకు మావోయిస్టుల కాల్పుల ఘటన పూర్తిగా ప్రభుత్వ వైఫల్యమేనని వ్యాక్యానించారు.

ఆంధ్రలో ఉన్న ఇంటెలిజెన్స్‌ను హైదరాబాద్‌లో వాడుకోవడం వల్లే ఇక్కడ మావోయిస్టుల సమాచారం తెలుసు కోవడంలో పోలీసులు విఫలం అయ్యారని విమర్శించారు.

రాజధాని నిర్మాణంలో రూ.700 కోట్ల అవినీతి జరిగిందని అన్నారు.

## పవన్ విజ్ఞత ప్రదర్శించాలి: బోండా ఉమ

విజయవాడ: తెలుగుదేశం పార్టీ రౌడీ ఎమ్మెల్యేలను ప్రోత్సహిస్తోందంటూ జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలను విజయవాడ సెంట్రల్ శాసనసభ్యుడు బోండా ఉమామహేశ్వరరావు తిప్పికొట్టారు. ఓ పార్టీకి అధ్యక్షుడిగా ఉన్న పవన్ కల్యాణ్ తన వ్యాఖ్యలను బేరీజు వేసుకుని మాట్లాడాలని సూచించారు. దెందులూరు శాసన సభ్యుడు చింతమనేని ప్రభాకర్‌పై ఆయన చేసిన ఆరోపణలు సరికావని అభిప్రాయపడ్డారు. ప్రతిపక్షంలో ఉండగా చేసిన రాజకీయ పోరాటాలపై పెట్టిన కేసులనే పవన్ ఎత్తి చూపిస్తున్నారని.. ఏ రాజకీయ నాయకుడిపై అయినా అలాంటి కేసులు ఉండటం సహజమని అన్నారు. మూడేళ్లపాటు టీడీపీతో కలిసి పనిచేసిన పవన్‌కు ఇప్పుడే కేసులు కనిపించాయా అని బోండా ప్రశ్నించారు.


LOANS / లోన్స్
HAPPY HOMES
We arrange Business Loans
Mortgage Loans
Home Loans Personal Loans
and Pvt. Loans... Etc.,
94902 33750





## ధోనీ ఖాతాలో మరో అరుదైన రికార్డు!



దుబాయ్: టీమిండియా మాజీ సారథి మహేంద్రసింగ్ ధోనీ ఖాతాలో మరో అరుదైన రికార్డు వచ్చి చేరింది. అఫ్ఘనిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో రోహిత్ శర్మకు విశ్రాంతి ఇవ్వడంతో ఆ మ్యాచ్‌కు ధోనీ కెప్టెన్సీ బాధ్యతలు చేపట్టాడు. 200వ వన్డే ఆడుతున్న ధోనీకి అలా అనుకోకుండా కెప్టెన్సీ చేపట్టే అవకాశం వచ్చింది. అయితే, ఇదే సందర్భంలో ధోనీ మరో రికార్డును కూడా సొంతం చేసుకున్నాడు. భారత జట్టుకు నాయకత్వం వహించిన అతిపెద్ద వయస్కుడిగా ధోనీ మరో రికార్డు అందుకున్నాడు.

గతంలో మహమ్మద్ అజారుద్దీన్ పేరుమీద ఈ రికార్డు ఉండగా ఇప్పుడు దానిని ధోనీ చెరిపేశాడు.

అజర్ 36 ఏళ్ల 124 రోజుల వయసులో కెప్టెన్‌గా వ్యవహరించాడు. ధోనీ 37 ఏళ్ల 80 రోజుల వయసులో కెప్టెన్సీ పగ్గాలు చేపట్టి ఆ రికార్డును సవరించాడు. టీమిండియా మహిళలు, పురుషుల జట్లలో ఓవరాల్‌గా చూసుకుంటే దిగ్గజ క్రీడాకారిణి డియానా ఎడుల్జి 37 ఏళ్ల 184 రోజుల వయసులో సారథ్యం వహించి టాప్ ప్లేస్‌లో కొనసాగుతుండగా, ఆ తర్వాతి స్థానంలో ధోనీ ఉన్నాడు.

## ఆస్పత్రిలో చేరిన స్టాలిన్



చెన్నై: ద్రవిడ మున్నేట్ర కజగం(డీఎంకే) అధ్యక్షుడు స్టాలిన్ గత రాత్రి ఆస్పత్రిలో చేరారు. స్వల్ప అనారోగ్యంతో చెన్నైలోని అపోలో ఆస్పత్రిలో చేరారు. ఆయన కుడివైపు తొడలో సిస్ట్ ఉన్నట్లు వైద్యులు గుర్తించారు. చిన్న ఆపరేషన్ ద్వారా దానిని తొలగించామని, ఈరోజు మధ్యాహ్నానికి డిశ్చార్జి చేయనున్నట్లు అపోలో ఆస్పత్రి బులెటిన్ విడుదల చేసింది. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగానే ఉందని తెలిపింది. మూత్రపిండాల ఇన్‌ఫెక్షన్‌కు సంబంధించి కూడా స్టాలిన్ చికిత్స తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. నిన్న అర్థరాత్రి సమయంలో స్టాలిన్ తన అల్వార్‌పేట్ నివాసంలో ఉండగా అస్వస్థతకు గురవ్వడంతో వెంటనే ఆస్పత్రికి తరలించారు. ఆయన ఆరోగ్య పరిస్థితి విషయంలో ఆందోళనేమీ లేదని, మాములుగానే పార్టీ కార్యకలాపాల్లో పాల్గొంటారని డీఎంకే నేత ఒకరు తెలిపారు. స్టాలిన్ గత రెండు నెలలుగా ఎలాంటి వైద్య పరీక్షలు చేయించుకోలేదని చెప్పారు. ఇప్పుడు ఒకటి లేదా రెండు రోజులు విశ్రాంతి తీసుకుంటే సరిపోతుందని వైద్యులు తెలిపారని ఆయన వెల్లడించారు. డీఎంకే అధినేత కరుణానిధి మరణం తర్వాత ఆగస్టు 28న డీఎంకే అధ్యక్షుడిగాస్టాలిన్ ఎన్నికైన సంగతి తెలిసిందే.



Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com